స్థాపితము 1926 రిజిష్టరీ నెం. 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి 16 సంచిక 297 * హైద్రాబాదు 12—11—1963 మంగళవారం * 4 పేజీలు 7 నయాపైసలు

101870

ఉరికంబ మెక్కిన ఖైదీ నేత్రదానం

రాజకోట, నవం 11

మరణశిక్ష విధించబడిన ఒక ఖైదీఉరివేళ ఉరితీయబడే ముందు తన నేత్రాలను అంధులకు దృష్టి ప్రదానం చేయడంకోసం వాడవలసిందిగా చెప్పి నేత్రదానం చేశాడు. ఆ ఖైదీ అంతిమ కోరికను ప్రభుత్వం ఆమోదించినట్లు గెజెటు ప్రకటన జరిగింది.

రెండేళ్ళక్రితం తన భూస్వామి భార్యను హత్యచేసిన నేరానికి ఖైదు శిక్షననుభవిస్తూ మరణ శిక్షకు పాత్రైన చునీలాల్ అనువ్యక్తి ఇదివరకొక సారి జైలు అధికారి కుమార్తెకు తన కనుగుడ్లు దానముగా ఇవ్వజూపాడుగాని అప్పుడవి ఆ బాలికకు సరిపోలేదు.

గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరానికి	రు.	27-00
అర్ధ సంవత్సరానికి	,,	14-00
3 నెలలకు	,,	7-00
విడికాపీ	7	నయాపైసలు
ఆదివారం సంచిక	10	,,

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

రాజమండ్రి పేపర్ మిల్లు మార్పిడి ప్రతిపాదన

సామ్యవాద సమాజ స్థాపనకు విరుద్ధమని అసెంబ్లీలో విమర్శ

హైదరాబాద్, నవం 11

రాజమండ్రి పేపరు మిల్లును ప్రైవేటు రంగానికి బదిలీ చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనపై నేడు రాష్ట్ర అసెంబ్లీలో భిన్నాభిప్రాయాలు వ్యక్తీకరించబడినవి.

ఈప్రతిపాదన సామ్యవాద సమాజ సంస్థాపనా లక్ష్యానికి అనుగుణ్యంగా లేదని ప్రతిపక్ష నాయకుడు శ్రీసుందరయ్య మరియు ఒకకాంగ్రెస్‌సభ్యుడు విమర్శించగా, మరోకాంగ్రెస్‌సభ్యుడు మరియు ఇద్దరు ప్రతిపక్ష సభ్యులు ఆ ప్రతిపాదనను సమర్థిస్తూ, ప్రభుత్వాన్ని అభినందించారు.

గవర్నరు ప్రసంగముపై నాలుగు రోజులపాటు జరిగే చర్చ నేడు శాసన సభలో ఆరంభమైనది.

గవర్నరు ప్రసంగాన్ని అభినందిస్తూ కాంగ్రెస్ సభ్యుడు శ్రీఎల్. లక్ష్మణదాస్ ప్రతిపాదనచేశారు. రాజమండ్రి పేపరు మిల్లును విస్తృతం చేయడానికి తగు ఆర్థిక వసతి కల్పించే స్థితిలో రాష్ట్ర ప్రభుత్వంలేదనీ, ఈపరిస్థితుల్లో అట్టిమిల్లును ప్రైవేటు రంగానికి అప్పజెప్పాలన్న ప్రతిపాదన హర్షించదగినదని శ్రీ దాస్ అన్నారు. సత్వర ఫలితాలు ఇచ్చే మైనర్ ఇరిగేషన్ అభివృద్ధివట్ల ప్రత్యేకశ్రద్ధ వహించాలని ఆయన అన్నారు.

పంటల భీమా పథకం

పంటల భీమా పథకం అమలుచేయాలని వాదిస్తూ, ఖాదీ, గ్రామ పరిశ్రమల బోర్డు మాదిరిగా ప్రణాళికా బోర్డును నెలకొల్పాలని ఆయన సూచించారు.

40 వేలమందికి కుటుంబనియంత్రణ శస్త్రచికిత్సలకు నిర్ణయము

బొంబాయి, నవం 11

నవంబరు 14న ప్రారంభంకానున్న కుటుంబ నియంత్రణ నెల సందర్భంలో మహారాష్ట్రంలో సంవత్సరాంతానికి 40 వేల ప్రజలకు నియంత్రణ ఆపరేషనులుచేయడానికి ప్రత్యేక ప్రయత్నం జరుగనున్నదని రాష్ట్ర ఆరోగ్యమంత్రి చౌదరీ విలేఖరులకు చెప్పారు.

ఈ సంవత్సరంలో 60 వేల మంది కుటుంబ నియంత్రణ ఆపరేషనులు చేయాలని లక్ష్యం పెట్టుకోగా, ఈ ఇంతవరకు 20 వేల ఆపరేషనులు జరిగినవి. ఇద్దరు బిడ్డలు కల తల్లిదండ్రులకు స్వేచ్ఛగా ఆపరేషన్ చేయడానికి అనుమతి కల్పించబడినదని ఆయన అన్నారు.

స్వర్గీయ అల్లూరికి అసెంబ్లీ నివాళులు

రెండు మినిషాల పాటు మౌనము

హైదరాబాదు, నవం 11

కీర్తిశేషులైన శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు దేశానికి, రాష్ట్రానికి చేసిన సేవలకు నేడు రాష్ట్ర అసెంబ్లీలో సభ నాయకుడు, ప్రతిపక్ష పార్టీల నాయకులు జోహార్లు అర్పించారు.

స్వాతంత్ర్యోద్యమంలో శ్రీఅల్లూరి అనుభవించిన కష్టాలను ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రస్తావించారు. సభ్యులు వ్యక్తపరిచిన భావాలతో స్పీకరు శ్రీ సుబ్బారెడ్డి ఏకీభవించారు

స్వీర్గీయ అల్లూరి గౌరవ స్మృత్యర్థము సభ రెండు నిమిషాలపాటు మౌనం పాటించినది.

హైదరాబాదు, నవం 11

దేశంలోని రాష్ట్ర సహకారభూమి తనఖా బ్యాంకుల ద్వితీయ సమావేశము డిసెంబరు 8 నుండి ఐదవ తేదీ వరకు అహమ్మదాబాద్‌లో జరుగుతుంది.



ఆంధ్రప్రదేశ్ శాసనసభల సంయుక్త సమావేశాన్ని నవంబరు 8వ తేదీన జూబ్లీ హాల్‌లో గవర్నర్ శ్రీనగేశ్ ప్రారంభించిన దృశ్యం. శాసనసభ స్పీకర్ శ్రీ బి. వి. సుబ్బారెడ్డి, శాసనమండలి అధ్యక్షులు శ్రీ మాడపాటి హనుమంతరావును చిత్రంలో చూడవచ్చు.

కౌన్సిల్‌లో ప్రతిపక్షాల తీవ్ర ప్రతిఘటన

హైదరాబాదు, నవంబరు 11

ప్రభుత్వయాజమాన్యానగల రాజమండ్రి పేపర్ మిల్స్‌ను ప్రయివేటు రంగానికి బదిలీ చేయాలన్న ప్రతిపాదనను నేడు ఆంధ్రప్రదేశ్ శాసన మండలిలో ప్రతిపక్షాలు తీవ్రంగా ప్రతిఘటించాయి.

కాంగ్రెసు ప్రభుత్వం ప్రాథమిక విధానానికి ఈ బదలీలిని వ్యతిరేకమైనదని ప్రతిపక్ష డిప్యూటీ నాయకుడు శ్రీ సదాశివన్ విమర్శించారు. ఈ మిల్లులకు ఏదయినానష్టమంటూ వస్తే, అది కేవలం వ్రక్రనిర్వహణ, అసమర్థత కారణమని, ఈలోపాలను సరిదిద్దు కోవచ్చనీ. ఇతర పేపర్ మిల్లు మాదిరిగా లాభాలు పొంద గలుగుతుందని శ్రీ సదాశివన్ పేర్కొన్నారు.

గవర్నర్ ప్రసంగాన్ని అభినందిస్తూ నాలుగురోజుల పాటు జరిగే చర్చను ప్రతిపాదిస్తూ ఆయన పై విధంగా వివరించారు.

రాజమండ్రి మిల్స్‌లో ఉత్పత్తి అయిన కాగితం నాణ్యం ఉత్తమమయినదనీ, యెక్కువ గిరాకీ ఉందనీ ఆయన అన్నారు.

గతంలో రాష్ట్రం పెక్కు పరిశ్రమలను-సిర్పిల్క్, సిర్పూర్ పేపర్ మిల్స్‌ను ప్రయివేటు రంగానికి బదిలీ చేసిందనీ, ఈ విధానానికి స్వస్తి చెప్పాలని కమ్యూనిస్టునాయకుడు అన్నారు.

పన్నుల విధానంపై విమర్శ

ధరలలో విపరీతమయిన హెచ్చుదలను అరికట్టడంలో విఫలమైనందుకు, బీదప్రజలకు, మధ్యతరగతి ప్రజలను దెబ్బతీసే పన్నులవిధానాన్నీ, బంజరు నేద్య భూములను బీదలకు పంపిణీ చేయడంలో ప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరినీ ప్రతిపక్ష డిప్యూటి నాయకుడు విమర్శించారు.

అధికారాహారోత్పత్తికి అవరోధం

సైనికులకు మరియు రాజకీయ బాధితులకు బంజరు భూములను రిజర్వు చేయడం వల్ల అధిక ఆహారోత్పత్తి ప్రయత్నాలకు అవరోధము కలుగుతున్నదని శ్రీ సదాశివన్ అన్నారు.

అవినీతి విజృంభణ

గ్రామసంచాయత్ నుండి మొదలుకొని సచివాలయం మరియు రిసెన్యూ బోర్డువరకు అవినీతి విజృంభిస్తున్నదనీ, దీనికితోడు అధికార "రెడ్‌టేపిజం" నేడు సామాన్యమనిషి జీవితాన్ని విషాదం చేస్తున్నదని ఆయన విమర్శించారు.

ఈ దుష్టశక్తులను నిర్మూలించడంలో ప్రభుత్వం చర్య గయికొనక పోవడం శోచనీయమని శ్రీ సదాశివన్ అన్నారు.

అంతకుముందు అభినందనల తీర్మానాన్ని శ్రీ యమ్. ఆనందం ప్రతిపాదిస్తూ, ఈ మిల్స్ బదిలీ ప్రతిపాదనను బలపర్చారు ఈ మిల్సువల్ల ఆర్థికలాభాలు చేకూరడం లేదనీ, దానిపై మరికొన్ని పెట్టుబడులు చేయడం శ్రేయస్కరం కాదని అన్నారు.

టీచర్ల జీతాల పెంచాలి

అత్యవసర పరిస్థితి కారణముగా విద్యాశాఖ బడ్జెటులో చేసిన కోతలను పునరుద్ధరించాలని, ఉపాధ్యాయుల జీతాలు పెంచాలనీ శ్రీ ఆనందం వాదించారు.

ఈ తీర్మానాన్ని బలపరుస్తూ, ప్రభుత్వం చేస్తున్న యుద్ధ ప్రయత్నాలను శ్రీ అబూయూసఫ్ అభినందించారు.

ఇదేవిధంగా రాష్ట్రంలో యుద్ధ ప్రయత్నాలు కొనసాగాలని అన్నారు.

పేపర్ మిల్సు బదిలీని ప్రతిఘటిస్తూ శ్రీ డి. ఎస్. రావు, ఈ మిల్లు ఎట్టి లాభాలు చేకూర్చలేదనడము పొరపాటుఅని అన్నారు.

విద్యుచ్ఛక్తి, ఖాదీ. ఇత్యాదివాటికి బోర్డులు స్థాపించడం కొందరికి పనులు కల్పించడమేననీ, ఈ బోర్డుల అధ్యక్షపదవులు పరాజితులైన కాంగ్రెసువాదులకు 8 లభించాయనీ, ఈబోర్డులను రద్దుచేయాలని శ్రీ రావు సూచించారు.

మద్యనిషేధాన్ని రద్దుచేయాలనీ, రాష్ట్రంలోని వివిధ పట్టణాలలో సాయంకళాశాలలు స్థాపించాలనీ,కళాశాలలలో ఉత్తమ సౌకర్యాలు కల్పించాలని శ్రీ రావు కోరారు.

భారత సైనికులకు సమగ్ర ఆహారపు బంగీలు

న్యూఢిల్లీ, నవం 11

గత సంవత్సరం నేఫా, లడఖులో జరిగిన పోరాటాలలో అశక్తులయిన భారత సైనికులకు పంచిపెట్టే నిమిత్తము లక్షలాది ప్రజలకు భోజన సౌకర్యము కల్పించాలని ఆదర్శంకోసము పాటు పడుతున్న ఒక సంఘం 300 సమగ్ర ఆహారపు బంగీలను ఇక్కడ ఈనేలమధ్యాహ్నం రక్షణశాఖ ఉపమంత్రి సతీమణి శ్రీమతి డి.ఆర్.చవాన్‌కు అందచేసింది. ఈ బంగీలను ఈ సంఘం తరపున శ్రీమతి దుర్గాబాయ్ దేశముఖ్ శ్రీమతి డి.ఆర్. చవాన్‌కు సమర్పించడము జరిగింది.

ఈ బంగీలలో మాంస కృత్తులు పుష్కలముగా కల సమగ్రఆహారం, పోషకపదార్థాలతో తయారు చేసిన బిస్కెట్లు, చాక్‌లెట్లు మొదలయినవి ఉన్నాయి. ఈ సంఘం ఇంతకుముందు భారత సైనికుల నిమిత్తం 1000 కిలో గ్రాముల బిస్కట్లు పంపింది.

26 గురు పోలీసులకు గాయాలు

ప్రజాపరిషత్తు కార్యకర్తలతో సంఘర్షణ

జమ్ము, నవం 11

ప్రజాపరిషత్తు కార్యకర్తలతో జరిగిన సంఘర్షణలో జమ్ము-కాశ్మీరుమిలటరీ సిబ్బందితో సహా 26 గురు పోలీసులకు నేడిక్కడ గాయాలు తగిలినవి. రెండుగంటలపాటు కొనసాగిన సంఘర్షణలో ఈ గాయాలు తగిలినవి.

ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనను చెల్లాచెదరు చేయడానికి పోలీసులు కాష్పవాయువు ప్రయోగించారు.

ఈ రాష్ట్రానికి అధ్యక్షపాలనకల్పించాలని కోరుతూ ఈ కార్యకర్తలు ప్రదర్శన చేశారు.

గగన విహారులతో అంగారక శుక్ర గ్రహాలకు త్వరలో రోదసీ నౌకపయనం

సోవియటు శాస్త్రజ్ఞులు నౌకాతయ్యారీలో నిమగ్నమయ్యారని వ్యోమిగామి నికోలయెవ్ వెల్లడి

న్యూఢిల్లీ, నవం 11

సమీప్య భవిష్యత్తులో అంగారక, శుక్ర గ్రహాలకు సమృద్ధిగా ఆహారంతో సహా, గగన విహారులను తీసుక వెళ్ళగలిగే రోదసీ నౌకను తయారు చేయడంలో సోవియట్ శాస్త్రజ్ఞులు నిమగ్నులై ఉన్నారని సోవియట్ గగన విహారి ఆండ్రియేన్ నికోలయెవ్ నేడిక్కడ వెల్లడించారు.

సోవియట్ గగన విహారుల గౌరవార్థం పదమూడు శాస్త్రీయ సంస్థలు సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఒక ఉత్తరంలో నికోలయెవ్ మాట్లాడుతూ పై విషయం వెల్లడించారు.

ఈ పథకం రూపొందడానికి మూడేళ్లు పట్టుందనీ, అగ్రహాలకు చేరడానికి ఏడు నెలలు, తిరిగి రావడానికి మరో ఏడు నెలలు పట్టుందని ఆయన అన్నారు.

వాటిని అధ్యయనం చేయడానికిగాను అగ్రహాలలో ఒక సంవత్సరం పాటు ఉండవలసి వస్తుందని, ఈరెండు గ్రహాలు భూమి అత్యంత సమీపంలో ఉన్నాయని నికోలయెవ్ తెలిపారు.

భారతశాస్త్రజ్ఞుల కృషికి ప్రస్తుతి

రోదసీ పరిశోధనలో భారతీయ శాస్త్రజ్ఞులు చేస్తున్న యత్నాలను ఆయన ప్రస్తుతించారు.

త్వరలో భారత సోవియట్ ప్రతిధులు సమష్టిగా గగన విహారము చేయగలరని నికోలయెవ్ ఆశాభావం వ్యక్తపర్చారు.

గగన విహారులకు ఇందిరాగాంధీ విందు

న్యూఢిల్లీ, నవం 11

సోవియట్ గగన విహారిణి వలెంటీనా తెరెష్కోవా, ఆమెభర్త ఆండ్రియన్ నికోలయేవ్, మరో రోదసీయాత్రికుడు పవెరీ బైకోవిస్కీకి శ్రీమతి ఇందిరాగాంధీ విందు చేశారు. ప్రధాన మంత్రి నెహ్రూ. సోవియట్ రాయబారి బెండిక్టోవ్ తదితరులు ఈ విందులో పాల్గొన్నారు.

దారిద్ర్య నిర్మూలన చైనా పోరుకన్న ముఖ్యం: నెహ్రూ

బులంద్‌షహరు, నవం 11

ప్రస్తుతం దారిద్ర్యంపై జరుగుతున్న పోరాటం చైనాతో పోరాటంకన్న అత్యంత ప్రధానమైనదని ప్రధాన మంత్రి నెహ్రూ అన్నారు.

నిరుద్యోగం, దారిద్ర్యం తొలగే విధంగా మనం సామ్యవాద సమాజాన్ని స్థాపించాలని ఆయన ఇక్కడొక సమావేశంలో అన్నారు.

భారత భూభాగంలో పాకిస్తానీయుల దుండగాలు

అగర్తలా, నవం 11

త్రిపురకు చెందిన ధర్మనగర్ సబ్‌డివిజనల్‌లోని భారత భూభాగాన్ని సాయుధ దళాల మద్దతుతో పాకిస్తానీయులుఇటీవలఅతిక్రమించి,కొంతమందిజాలరులను, వారివలలు, పడవలతో సహా అపహరించారని త్రిపురప్రభుత్వం నుండి అందిన వార్తలనుబట్టి తెలుస్తున్నది.

టోకియోలో పాక విమానాలు దిగడానికి అనుమతి నిరాకరణ

కరాచీ, నవం 11

చైనీస్ పీపుల్స్ రిపబ్లికు మీదుగా వాణిజ్యరీత్యా వచ్చే పాకిస్తాన్ విమానాలను టోకియో భూభాగంలో దిగడానికి జపాన్ అనుమతి నిరాకరించినది. రాజకీయకారణాలవల్ల ఈచర్య గయికొన్నట్లు పేర్కొనబడినది.

రాజ్యాంగానికి 17వ సవరణను ప్రతిఘటించాలి

హైదరాబాద్, నవం 11

భారత రాజ్యాంగానికి 17వసవరణ ఆమోదం పొందకుండా ప్రతిఘటించాలని ఆంధ్రప్రదేశ్ స్వతంత్రపార్టీ శాసనసభపక్ష పార్టీసభ్యులకు పిలుపు ఇచ్చినది.

అదనపు భూమి శిస్తుచట్టం రద్దు కావడానికి ఆందోళనచేయాలనికూడా విజ్ఞప్తి చేసినది. పార్టీనిధుల వసూలుకు ఉపసంఘం ఏర్పాటైనది.

పలంటీర్ దళంలో 11వేలకు పైగా మహిళల చేరిక

మచిలీపట్నం, నవం 11

కృష్ణాజిల్లాలో ఇంతవరకు గ్రామీణ వలంటీర్ దళంలో 87వేల 892 మంది, 11వేల 64 గురు మహిళలు చేరినారు.

రక్షణ లేబర్ బ్యాంకులో పురుషులు 87,280 మంది స్త్రీలు 9138 మంది చేరినారు.

79,335 రూపాయల విలువగల దాదాపు 48 పనులు ఈ జిల్లా వారిచే చేపట్టబడినవి.

ప్రతి అంగుళాన్ని మన వీరులు రక్షిస్తారు: చవాన్

తేజ్‌పూర్, నవం 11

వైమానిక దళాన్ని పటిష్ఠం చేసుకోడానికి ఇండియా చర్యలుగైకొన్నదనీ, జాతిరక్షణలో అత్యంత ప్రధానమైన నిర్దిష్టమైన పాత్రను నిర్వహించగలదని రక్షణ మంత్రి శ్రీ చవాన్ నేడిక్కడ అన్నారు.

అస్సాం, నేఫాలోని అగ్రస్థావరాలలోని సాయుధ దళాలకు చెందిన వ్యక్తుల నుద్దేశించి మాట్లాడుతూ శ్రీ చవాన్ పై విధంగా అన్నారు.

యుద్ధరంగంలో అపూర్వ సాహసానికి పేరుపడ్డ భారత సైన్యం సర్వదా తన సాంప్రదాయాలకు అంకితమవుతుందనీ అన్నారు.

మన భూభాగానికి చెందిన ప్రతి అంగుళాన్ని రక్షించుకోడంలో మన వీరులు సదా మహోన్నతమైన సంప్రదాయాలకు ముడివడి ఉంటారని శ్రీ చవాన్ అన్నారు.

ధీరోదాత్తమైనఅన్వేషణాసక్తిని అలవర్చుకోవాలి: నెహ్రూ

సమయాన్ని వృధాచేయక సక్రమంగా వినియోగించుకోవాలని దేశంలోని యువజనులకు విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవంబరు 11

ధీరోదాత్తమైన అన్వేషణాసక్తిని అలవర్చుకోవాలనీ, శాస్త్రీయ పురోగతిని అవగాహన చేసుకోవాలనీ, జాతిని ఛిన్నాభిన్నం చేసిన వైరిచేష్టలకు స్వస్తి చెప్పడములో సహకరించాలనీ ప్రధానమంత్రి నెహ్రూ నేడిక్కడ దేశంలోని యువకులనుద్దేశించి ఉద్బోధించారు. అంతర్ విశ్వవిద్యాలయ అష్టమ యువజనోత్సవాలకు ప్రారంభోత్సవంచేస్తూ ప్రధాని పై విధముగా అన్నారు. ప్రస్తుతం దేశంలో వర్యటిస్తున్న ముగ్గురు గగనవిహారులుకూడా ప్రధాని ప్రక్కనే వేదికపై ఆసీనులయ్యారు.

ప్రధాన మంత్రి ఇంకా ఇలా అన్నారు:

"ప్రపంచం శీఘ్రగతిన మారుతున్నది. నేడిక్కడ ఉన్నట్టి మన అతిథులు అమార్కుకు ప్రతినిధులు.మనల్ని బందీచేస్తూ ఉన్నట్టు వివిధ శృంఖాలను త్రెంచి వేయకపోతే, యువత్తుజాతి వెనుకబడి పోతుంది. దీర్ఘ కాలంపాటు అందుకు అనుభవిస్తుంది."

అంతకుముందు ప్రధాని నెహ్రూకు, సోవియట్ గగనవిహారులకు వేలాది యువతీయువకులు అపూర్యమైన స్వాగతం చెప్పారు. దేశంలోని వివిధ ప్రాంతమునుండి వచ్చిన యువజనులు ఈ ఉత్సవములో పాల్గొంటున్నారు.

అందముగా అలంకరించబడిన థియేటరులోని ప్రథమంగా గగనవిహారిణి శ్రీమతి తెరెష్కోవా ప్రవేశించింది. ఆమెను మిగతా రోదసీయాత్రికులు అనుసరించారు.

ఆ తరువాత కన్పించిన ప్రధాన మంత్రిని చూడగానే వేలాది యువకులు "చాచా నెహ్రూ జిందాబాద్" అంటూ మిన్నుముట్టే నినాదాలు చేశారు.

గత 30-35 ఏళ్ళ కాలంలో ప్రపంచంలో తీవ్ర మార్పులు సంభవించాయనీ రానున్న కొద్ది దశాబ్దాలలో మరింత తీవ్ర మార్పులు రాగలవని ఆయన అన్నారు.

మానసికంగా ప్రజలను సమున్నతం చేసి, ఉత్తమ విధానంలో ఆలోచించే విధంగా రూపొందించడమే ఉత్తమ విద్యాలక్ష్యమని అన్నారు.

యువజనోత్సవాలు నిర్వహించడం పట్ల ప్రధాని సంతృప్తి వెలిబుచ్చారు. భావసమైక్యతకు ఇవి దోహదం చేస్తాయని అన్నారు. గత ఒకటి రెండు సంవత్సరాలలో ఈ ఉత్సవాలు జరగనందుకు తానెంతో విచారపడ్డాననీ అన్నారు.

పెద్ద పెద్ద సమావేశాలలోచేసే ఉపన్యాసాలన్నింటికన్నా ఈఉత్సవాలలో భావసమైక్యత ఎక్కువగా కలుగుతుందనీ, దేశంలోని వివిధ ప్రాంతాలనుండి యువజనులు ఇక్కడ కలుసుకుంటారనీ అన్నారు.

దేశచరిత్రలో వచ్చిన వివిధ మార్పులను ప్రధాని విపులముగా ప్రస్తావించారు.

గ్రూపులుగా మనము చీలిపోయే తత్వం కలగడం మన జాతీయ జీవితములో అత్యంత విషాదకరమైన విషయమనీ, మతం పేరిట, రాజకీయాల పేరిట, భాష పేరిట అలా మనం చేస్తామనీ, శ్రీ నెహ్రూ విమర్శించారు.

నెహ్రూ విచారం

విషాదాన్ని వ్యక్తంచేసే స్వరంతో ప్రధాని ఇలాఅన్నారు: "సమైక్యంగా ఉండాలని ప్రజలు నేను ఎన్నిసార్లు విజ్ఞప్తి చేయలేదు? అయినప్పటికీ అప్పుడప్పుడు నిచ్ఛిన్నకరశక్తులు తలఎత్తడం నేను చూస్తున్నాను. జాతికి సమైక్యత ప్రాథమికావసరమని మనం గ్రహించాలి. స్వల్పవిభేదాలను కొనసాగిస్తే, ప్రగతిని మనంసాధించలేము.

పూంచ్ ప్రాంతంలో భారత దళాలు 'మరో దురాక్రమణ' చేసినట్టు ఆరోపణ

కరాచీ, నవంబరు 11

కాశ్మీరులోని పూంచ్ ప్రాంతంలో యుద్ధవిరమణరేఖ పొడవునా భారత దళాలు మరో దురాక్రమణ చర్యకు పాల్పడినవని ఆరోపిస్తూ ఒక కట్టుకథను పాకిస్తాన్ అసోసియేటెడ్ ప్రెస్ జారీచేసినది.

ఈ "దురాక్రమణ" చాక్నాటలో సంభవించిన దానిమోత్తరుగానే ఉందని "ఆజాద్ కాశ్మీరు" ప్రభుత్వ ప్రతినిధిఅన్నట్టుఈఏజెన్సీ పేర్కొన్నది.

శ్రీనగరులోని కీలుబొమ్మ ప్రభుత్వము అధికారాన్నైనా ఆమోదించాలి లేదా తమ ఇళ్ళను వదలి వెళ్ళిపోవాలని ఆజాద్ కాశ్మీరులోని పోలీస్ గ్రామ ప్రజలను భారత దళాలు బెదరించాయని ఈ పత్రిక ఆరోపించినది.

వివాహాలు-తదితర శుభ సందర్భాలలో

ఫ్యాషన్స్

కన్వేషన్ కూపన్లను బహుమతిగా ఇవ్వండి అవి అదర్శమైనవి, ఉపయోగకరమైనవి

ఫ్యాషన్స్

ఎలక్ట్రిక్ డ్రై-క్లీనర్స్

రోజులన్నిటలా దారుకును

దీపావళి వచ్చింది

వస్త్రముల శుభ్రత చేయుటలో

రెండు విధములైన వెలుగు చూడవచ్చును.

ఫ్యాషన్స్

ఎలక్ట్రిక్ డ్రై క్లీనర్స్

(A. A)

బెరుబారి ప్రాంతంలో సరిహద్దుల సర్వే నిరోధించడానికి ప్రజల ప్రదర్శనలు

కలకత్తా, నవంబరు 11

పశ్చిమబెంగాల్-తూర్పు పాకిస్తాన్ సరిహద్దుల్లో బెరుబారి దక్షిణ యూనియన్ వద్ద సరిహద్దులను స్పష్టీకరించడానికి సర్వేచేస్తున్న ఇండియా-పాకిస్తాన్ దేశాల సమష్టి బృందంపైనున్న ఆగ్రహం విస్తృతమైన ప్రజలు రాళ్లు, ఇటుకలు రువ్వారు. పోలీసులు వారిని చెదరగొట్టాల్సి వచ్చింది. ఈ ప్రదర్శకులలో 33 మందిని నిర్బంధించి జల్పాయిగురి కేంద్ర జైలులో ఉంచినట్లు అధికార ప్రకటన ఒకటి వెల్వడింది.

అధికారుల సర్వే పనిని నిరోధించాలని వందలాది ప్రజలు అటకాయించారు. అనేకమంది స్త్రీలు కూడా ఈ ప్రదర్శనలలో పాల్గొన్నారు.

శ్రీ చారుచంద్రచౌదరి అరెస్టు

ఢాకా, నవం 11

నవఖాలీగాంధీ ఆశ్రమాధిపతి, ఆచార్య వినోబాభావే అనుయాయి అయిన శ్రీ చారుచంద్రచౌదరిని పాకిస్తాన్ పోలీసులు భద్రతా హేతువులు పేర్కొని ఇటీవల కొమిల్లాలో అరెస్టు చేశారు.

సైన్సు, టెక్నాలజీ గ్రంథాల ప్రచురణ

ఇండియాలోని అమెరికన్ అనుబంధ ప్రచురణ సంస్థపూనిక

న్యూఢిల్లీ, నవం 11

ప్రపంచంలో ప్రముఖ గ్రంథ ప్రచురణ సంస్థలలో ఒకటి అగు ప్రెంటిస్-హాల్ కంపెనీ, ఇండియాలో ప్రెంటిస్-హాల్ ఆఫ్ ఇండియా అనే పేరుతో అనుబంధ సంస్థను ఏర్పాటు చేసినట్లు గతవారంలో ప్రకటించారు. పాఠ్య పుస్తకాలు, విద్యా బోధనకు తోడ్పడే ఇతర ప్రచురణలు వెలువరించటంలో ప్రసిద్ధిపొందిన సంస్థ ఇది.

ఈ కొత్త సంస్థ కార్యాలయము న్యూఢిల్లీలో ఉంటుంది. దీని పెట్టుబడిలో 51 శాతం భారతీయుల వాటాలు ఉంటవి. ఇండియాలో ఈ కంపెనీ డైరెక్టర్లలోర్డుకి, యూనివర్సిటీ గ్రాంట్లు కమిషన్ సభ్యుడు, అంతర్విశ్వవిద్యాలయ బోర్డు కార్యదర్శి అగు డాక్టర్ బి. డి. లారోయియా అధ్యక్షులుగా ఉంటారు. ఇదివరలో ప్రెంటిస్-హాల్ సంస్థ శాలూకు కళాశాల విభాగంలో ఉండిన రాబర్టు ఎల్. డానెహా మేనేజింగు డైరెక్టరుగా ఉంటారు. అమెరికాలో ఈ కంపెనీ అధ్యక్షుడు లియో ఆల్బర్టు, ఇండియాలో ఈ సంస్థ ఏర్పాటును గురించి వెల్లడిస్తూ, వందలకొలది అమెరికను సైన్సు, టెక్నాలజీ గ్రంథాలను ఇండియాలో ఈ సంస్థ పునర్ముద్రణచేసి, అమెరికాలో అమ్మే వెలలో నాల్గో వంతు వెలకి ఈపుస్తకాలనుఇండియాలో అమ్ముతుందని చెప్పారు. ఈ ప్రచురణలను "ఈస్టరన్ ఇకానమి ఎడిషన్స్" అంటారు.

ప్రెంటిస్-హాల్ ఆఫ్ ఇండియా జూన్ ఆరు నుంచి పనిచేస్తున్నది.

15మంది ప్రముఖులకు రాష్ట్రపతిచే సంగీత నాటక అకాడమీ బహుమతి ప్రదానం

న్యూఢిల్లీ, నవం 11

రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ నిన్న 15 మంది నటకులకు, నర్తకులకు, సంగీత వేత్తలకు 1963 సంవత్సరానికి సంగీత నాటక అకాడమీ బహుమతులను ప్రదానం కావించారు.

శ్రీ బి. వి. (మామా) వరేర్కర్, శ్రీ ఎస్. ఎన్. రతన్ ఝంకార్, ప్రొ॥ పి. సాంబమూర్తి, శ్రీ స్వామి ప్రజ్ఞానందలకు రాష్ట్రపతి అకాడమీ ఫెలోషిప్పులనుగూడా ప్రసాదించారు.

నిన్నటి బహుమతి గ్రహీతలు వీరు:

నర్తకులు: స్వర్గీయ అటోంబాపు శర్మ (మణిపూరు), సి. ఆర్. విశ్వేశ్వరి (కథాకళి), ఎం. జి. కోటూరు [స్త్రీ యా], ఎస్.ఎన్. సింగ్ దేవు (చాలా).

నటకులు: ఎ. రంగాచార్య, "శ్రీరంగ" (రచయిత), బందా కనకలింగేశ్వరరావు [తెలుగు], శ్రీమతి బోహారా సెగల్ (ఉర్దూ).

సంగీతం:కర్నాటకం-బి.దేవేంద్రప్ప (గాత్రం, టి. కె. జయరామయ్యరు [వాద్యం-వయొలిన్].

బెంగాలీ ఉత్తమ నాటకాలను ప్రదర్శించిన రూపకారు, మణిమేలా సమాజాలకు, అకాడమీ బహుమతి పొందిన నాటకాలు వ్రాసిన శ్రీ ఉత్పలదత్, శ్రీమతి లీలాముజుందారులకు కూడా రాష్ట్రపతి బహుమతులు అందజేశారు.

అకాడమీ అధ్యక్షుడు శ్రీ జయచామరాజఒడయరు స్వాగతోపన్యాసమిచ్చారు.

శోభకృత్ నామ సం॥ కార్తిక బ॥ ద్వాదశి తె 5-6 ఉప ఉ 8-14 సా వ 5-30 మొ: 9-25 వరకు

(శాలివాహన శకము: 21-8-1885)

12-11-1963 మంగళవారము

"జ్ఞానవిజ్ఞానదృష్టిశాశ్వతికతత్త్వం డయ్యెనే
నియు విడువరాదాశ్రమములం గ్రమసమారూఢి యనునె వేదములు దీనిం దెలియం
జెప్పవె మోక్షవిత్తిలక జన్మ".

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

12 నవంబరు 1963

మంగళ వారము

గవర్నర్ ప్రసంగము

—(o)—

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభ, శాసన మండలి శీతాకాలపు సమావేశాలు రెండు రోజుల క్రిందట రాష్ట్ర గవర్నర్ జనరల్ యస్.యమ్. శ్రీనగేశ్ చే ప్రారంభింపబడినవి. రాష్ట్రశాసనసభ, శాసనమండలి సంయుక్త సమావేశములో గవర్నర్ జనరల్ శ్రీనగేశ్ చేసిన ప్రసంగము అనేకవిధాల గమనించదగినదిగా నున్నదని చెప్పవలెను. ఆంధ్రప్రదేశ్ శాసనసభ, శాసన మండలి శీతాకాలపు సమావేశాలను ప్రారంభించుచు గవర్నర్ శ్రీ నగేశ్ గావించిన ప్రసంగము మీద ఉభయ సభల సభ్యులలోను విశేషించి ప్రతిపక్ష సభ్యులలో రకరకాల వ్యాఖ్యానాలు వినిపించినవి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము నేడు యెదుర్కొంటున్న సమస్యలన్నింటిని రాష్ట్ర గవర్నరు తమ ప్రసంగములో ఉదాహరించలేదని కొందరు విమర్శించగా మరి కొందరు ప్రతిపక్షాల సభ్యులు గవర్నరు ప్రసంగము ఉత్తేజకరముగాలేదని, చప్పగా ఉన్నదను అభిప్రాయాలను వ్యక్తీకరించినారు. మా మూలుగా గవర్నరు ప్రసంగాలను గురించి ప్రతిపక్ష సభ్యులు ప్రయోగించే పదజాలాన్నే యీ సందర్భములోను మన ప్రతిపక్షాలవారు ప్రయోగించినారు గాని కొత్తగా వారు యెట్టి నిర్మాణాత్మక విమర్శను చేయలేకపోయినారు.

సాంప్రదాయకముగా గవర్నరు ప్రసంగాన్ని గురించి ప్రతిపక్షాల సభ్యులు పెదవులు విరువడము సమంజసముకాదు; గవర్నరు ప్రసంగములో ఆహ్వానించదగిన అంశాలు చాల ఉన్నవను సంగతిని ప్రతిపక్షాల వారు విస్మరించగూడదు. రాష్ట్రములోని ప్రతి వొకమూలన జరిగిన ప్రతివొక సంఘటనను గవర్నరు తమ ప్రసంగములో పేర్కొనలేరు. స్థూలముగా రాష్ట్ర సమస్యలను, యీ సమస్యల పరిష్కారానికి రాష్ట్రప్రభుత్వము అనుసరించుచున్న విధానాలను మాత్రమే గవర్నరు తమ ప్రసంగములో వివరించ గలుగుతారు; ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ శ్రీనగేశ్ గూడా యిదే సరళిలో రాష్ట్ర ఉభయ సభల సంయుక్త సమావేశములో ప్రసంగించినారని చెప్పవచ్చును. ఈనాడు మన రాష్ట్రమునుగాని మన దేశమునుగాని యెదుర్కొంటున్న అతిముఖ్యమైన సమస్యలు దేశరక్షణ; దేశరక్షణ, దేశ స్వాతంత్ర్యము - తరువాత నే యితర సమస్యలు; రోజురోజుకు మన సరిహద్దులలో పరిస్థితి ఉద్రిక్తముగా తయారగుచున్నది. కమ్యూనిస్టు చైనా, పాకిస్తాన్ రెండును మన దేశముమీద కత్తి గట్టి మన సరిహద్దులలో సమయముకొరకు పొంచియున్నవి. మన సరిహద్దులలో యేర్పడిన యీ ప్రమాదాన్ని మన ప్రజలు మరచిపోతున్న అలసత్వపు జాడలు కనుపించుచున్నవి.

అందుచేత అలసత్వాన్ని దూరముచేసి, తిరిగి ప్రజల దృష్టిని రక్షణ కార్యక్రమాల మీదికి మళ్ళించడానికి శాసన సభ్యులు కృషిచేయవలసిన అవసరాన్ని శ్రీ శ్రీనగేశ్ తమ ప్రసంగములో ప్రతిధ్వనించినారు. ఇందుకు మన రాష్ట్ర గవర్నరు శ్రీ శ్రీనగేశ్‌ను అభినందించవలసియున్నది. గవర్నరు తమ శాసన సభ ప్రసంగములోఅభిప్రాయపడినట్లు ప్రణాళికా కార్యక్రమాలు రక్షణ కార్యక్రమాలలోని అంతర్భాగమని చెప్పవచ్చును. అందువలన ప్రణాళికా కార్యక్రమాలను విజయవంతము చేయడానికి మన ప్రయత్నాలను యినుమడించవలసి యున్నది. ఈరోజు దేశము ఆహారధాన్యాల విషయములో క్లిష్టపరిస్థితిని యెదుర్కొంటున్నది; మన రాష్ట్రములో తగిన కృషి జరిగి వ్యవసాయాభివృద్ధి అయినచో ఆహారధాన్యాల సమస్య కొంతవరకైనా పరిష్కారముకాగలదు. గవర్నరు ప్రసంగములోని మరొక ముఖ్యమైన అంశము పరిశ్రమలకు సంబంధించినది; పరిశ్రమలను ప్రయివేట్ రంగానికి అప్పగించవలెనను మన స్తత్త్వము అభిలషణీయమైనదికాదు. వీలయినంతవరకు పరిశ్రమలు ప్రభుత్వపరమై ఉండడమే మంచిది.

ఈ విషయాన్ని గురించి రాష్ట్ర ప్రభుత్వము మరొకసారి ఆలోచించగలదని ఆశించుచున్నాము. శాసనసభ, శాసన మండలి శీతాకాలపు సమావేశాలు ఉత్సాహకరముగా, నిర్మాణాత్మకముగా నుండగలవని, రాష్ట్రము యెదుర్కొంటున్న అత్యవసర సమస్యలకు పరిష్కార మార్గాలు కనుగొనబడగలవని విశ్వసించుచున్నాము.

అసెంబ్లీ ప్రశ్నోత్తరాలు

చేనేతరంగంలో మరమగ్గాల ఏర్పాటుకుప్రభుత్వప్రాతికూల్యం

రాష్ట్రాదాయంలో వేతనాల వ్యయం 31.84 శాతం, ఎన్. జి. ఓ. లకు కరువుభృతి పెంచే అవకాశంలేదు

హైదరాబాద్, నవంబరు 11

రాష్ట్ర చేనేత సలహాసంఘం సలహాను పాటించి చేనేత సహకార రంగంలో మరమగ్గాల ఏర్పాటును ప్రోత్సహించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విముఖంగాఉన్నట్లు ఈవేళ రాష్ట్ర శాసన సభ ప్రశ్నోత్తరాల సమయంలో పరిశ్రమలమంత్రి డా॥ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య ప్రకటించారు.

రాష్ట్రములోని మిల్లుల్లో ఉన్న వాటితో కలుపుకొని మొత్తం 2407 మరమగ్గాలున్నాయనీ అయితే యీ మరమగ్గాలన్నీ ప్రయివేటు రంగంలోనే ఉన్నాయిగాని చేనేత సహకార రంగంలో లేవనీ మంత్రి తెలియజేశారు.

దేశంలో రెండవ పణాళికా కాలములో చేనేత రంగంలో ప్రవేశపెట్టడానికి కేంద్ర ప్రభుత్వం 35వేల మరమగ్గాల లక్ష్యాన్ని నిర్ణయించింది కాని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంకోసం ప్రత్యేకించిన కేటాయింపేదీ జరుగలేదు.

మరో ప్రశ్నకు జవాబిస్తూ డాక్టరు లక్ష్మీనరసయ్య 1962లో చేనేత రంగములో 330 మిలియన్ గజాల వస్త్రం ఉత్పత్తి అయిందనీ ఇందులో నాల్గోవంతు వస్త్రం ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేశారనీ తెలియజేశారు.

చేనేతవస్త్రం అమ్ముడు పోకుండా చాలా మిగిలి ఉన్నవిషయం నిజమేనా అని ప్రశ్నింపగా ఆయన రాష్ట్రములోని ప్రాథమిక చేనేత సహకార సంఘాలవద్ద అమ్ముడు పోకుండా రూ. 5323711 విలువచేసే వస్త్రం పడి ఉన్నదనీ ఇది 1963 మార్చి 15నాటికి తేలిన లెక్కలనీ ప్రకటించారు. యీ పేరుకు పోయిన చేనేత వస్త్రం నిలువలను లెక్కగట్టకుండా లిక్విడేట్ చేసేందుకుగాను రాష్ట్రములోని చేనేత అపెక్సు సహకార సంఘాలకు స్వల్పకాలిక ఋణాలను రాష్ట్రప్రభుత్వం మంజూరు చేస్తున్నదనీ ఈయేడి రాష్ట్రములో 40 వస్త్ర విక్రయశాలలు కొత్తగా ఏర్పాటు చేయడానికి మంజూరీ జరిగిందనీ వీటి ద్వారా చేనేత వస్త్రం అమ్మకాన్ని ప్రోత్సహించడం జరుగగలదని మంత్రి తెలియజేశారు. నిరుపాధికులైన స్వర్ణకారులకు ప్రాధాన్యం

ప్రభుత్వోద్యోగాల్లో ఖాళీలు వస్తే వాటిని భర్తీ చేసేందుకు నిరుపాధికులైన స్వర్ణకారులకు ప్రాధాన్యము ఇవ్వాలనీ వెనుకబడిన వర్గాలవారికి వయస్సు విషయంలోను ప్రత్యేకత విషయంలోను ఇస్తున్న రియాయతీలు వీరికికూడా ఇవ్వాలనీ ప్రభుత్వము ఉత్తర్వులిచ్చినట్లు ఈవేళ శాసనసభ ప్రశ్నోత్తరాల సమయములోనేమంత్రి శ్రీ లక్ష్మీనరసయ్య వెల్లడించారు స్వర్ణకారుల పునరావాసానికై 37 లక్షల పథకం ఒకటి మంజూరీకైకేంద్ర ప్రభుత్వానికి పంపబడిందనీ 14 లక్షల రూపాయలు ఈవరకే కేటాయించబడి అందులో 4లక్షలు ఖర్చు చేయబడ్డాయి కూడాననీ మంత్రి పేర్కొన్నారు.

దీనిపై పలువురు సభ్యులు అనుబంధ ప్రశ్నలు వేయడానికి లేచారు. అప్పుడు స్పీకరు యీ సమస్య పట్ల సభ్యులు చూపుతున్న శ్రద్ధాసక్తులవల్ల తాను ప్రత్యేకంగా తరువాత గంటన్నర సేపు చర్చకు సమయం కేటాయిస్తానని ప్రకటించారు.

దేవస్థానం కమిటీలలో కమ్యూనిస్టులు

దేవస్థానం కమిటీలలో కమ్యూనిస్టులను ఎందుకు సభ్యులుగా వేయడములేదని శాసనసభలో ఈ ఉదయం ప్రశ్నించబడగా దేవాదాయ మంత్రిణి శ్రీమతి సదాలక్ష్మి జవాబిస్తూ కమ్యూనిస్టులకు దేవుళ్ళలో నమ్మకములేదు కాబట్టి ఆప్రశ్నే లేదన్నారు,దీనిమీదట కమ్యూనిస్టు సభ్యులు ఆక్షేపణలు తెలిపారు. దేవుళ్ళలో నమ్మకము ఉండడం, ఉండకపోవడము మాటలేదనీ దేవాదాయాన్ని దురుపయోగ పరచకుండా నిర్వహించే విషయము చూడడానికే దేవస్థాన కమిటీలుంటాయనీ వారన్నారు. దానికి మంత్రిణి జవాబిస్తూ ప్రతిపక్షాలవారున్నంత మాత్రాననే నిధులన్నీ సక్రమంగా నిర్వహించబడతాయని క్లెయిం చేయబడతాయనుకోడం భ్రమ అన్నారు. దేవాలయాలకు విచ్చేసే వి. ఐ. పీ లకు (అతి ప్రధాన వ్యక్తులకు) బహుమతులు కానుకలు ఇవ్వరాదని ఉత్తర్వులు జారీ కాలేదనికూడా ఆమెటక ప్రశ్నకు జవాబిచ్చారు. ఆగౌరవాలను సాధారణ స్థాయిలో నిర్వహించాలనిసూచించబడినట్లామె తెలియజేశారు.

తెలుగు పారిభాషిక పదకోశం

అధికార భాషగా తెలుగును వ్యాప్తికి తేవడానికి ఉద్దేశిస్తూ కాళేశ్వరరావు కమిటి తయారుచేసిన పారిభాషిక పదకోశాన్ని తాలూకా, జిల్లాకు అధికారులకు, వివిధ శాఖల అధిపతులకు అందజేసినట్లు ఒక ప్రశ్నకు జవాబిస్తూ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి తెలియజేశారు. శాసన సభ్యులకు ఇతరులకు సప్లయి చేయడానికి 2వేల ప్రతులకు ఆర్డరివ్వబడిందన్నారు.

మరో ప్రశ్న కాయనజవాబిస్తూ అధికార భాషల బిల్లును లోకసభలో ప్రవేశపెట్టేముందు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాభిప్రాయాన్ని సేకరించలేదన్నారు.

రాష్ట్ర ఉద్యోగుల సంయుక్త మండలి సిఫార్సుల ననుసరించి జూనగరాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకు బస్సు కన్సెషన్‌లు మంజూరుచేసే విషయం ప్రభుత్వ పరిశీలనలోఉన్నట్లు కూడాముఖ్యమంత్రి తెలియజేశారు.

ఆదాయంలో వేతనాల శాతం

రాష్ట్రాదాయంలో సెలసరి వేతనాల వ్యయం 31.84 శాతం ఉందనీ పింఛన్లక్రింద వెచించేమొత్తం1.94శాతమనీ 1962-63 లెక్కలాధారంగా నేడు శాసనసభలో రాష్ట్రార్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి తెలియజేశారు. క్రిందటేటి లెక్కలప్రకారమే ప్రయాణభృతి దినసరి అలవెన్సులు 8.16 శాతం ఉన్నవనీ ప్రభుత్వ శకటాల కొనుగోలు మరమ్మతులు నిర్వహణ పెట్రోలు ఖర్చులు 0.52 శాతం ఉన్నవనీ ఆయన వివరించారు.

మరో ప్రశ్నకుజవాబిస్తూ రాష్ట్రార్థికమంత్రి వస్తుతాత్కాలికస్థితి దృష్ట్యా ఎన్.జి.ఓలకు వారుకోరుతున్నట్లుకరవు భృతిలో 10 రూపాయలు పెంచడం సాధ్యంకాక పోవచ్చునని ప్రకటించారు. గెజిటెడ్, నాన్‌గెజిటెడ్ ఉద్యోగులమధ్య వ్యత్యాసాలు 1959 నుండి క్రమంగా తగ్గించబడ్డాయని ఆయన అన్నారు.

పుట్టకురుపు చికిత్సా కేంద్రాలు

కుట్టకురుపు వ్యాధికి చికిత్సచేసే కేంద్రాలు 5 వరకు పనిచేస్తున్నాయనీ కాకినాడలో కేంద్రానికి మినహా అన్ని కేంద్రాలకూ అధునాతన పరికరాలు సమకూర్చబడ్డాయనీ 1961-62లో 9732 మంది రోగులకు వీటిలో చికిత్స జరిగిందనీ వైద్యమంత్రి శ్రీరాజాశివరామప్రసాద్ తెలియజేశారు. రాష్ట్రంలోనిఅడవుల్లోఉండేవనమూలికల చేకరణకుఏమీ ప్రత్యేక కృషి చేపట్టబడలేదని కూడా ఆయన ప్రస్తావించారు.

జపాన్ ప్రమాదాల్లో 600 మందికిపైగా మృతి

బొగ్గుగని ప్రేలుడువల్ల 447 మంది, రైళ్లు ఢీకొన్నందున 162 మంది

టోకియో, నవం 11

గత శనివారంనాడు జపాన్ లోని బొగ్గుగనిలో జరిగిన ప్రేలుడు ప్రమాదం వల్ల, టోకియో సమీపాన మూడు రైళ్లు ఢీకొన్న ప్రమాదం వల్ల 600 మందికిపైగా చనిపోయినవారి పట్ల విచారం ఇంకా పెరుగకట్టకుండానే నేడు మరో రైలు ప్రమాదం పశ్చిమ జపాన్‌లో సంభవించింది.

అయితే నేడు జరిగిన ప్రమాదము చాలా స్వల్పమైనదనీ కేవలము ఇద్దరు మాత్రమే గాయపడ్డారనీ అధికారులు తెలిపారు.

గత శనివారంనాడు యోకహామా వద్ద పట్టాలు తప్పి పడిపోయిఉన్న ఒక గూడ్సు రైలుతో ఇరువైపుల నుండి వస్తున్న రెండు ప్యాసింజరు రైళ్లు ఢీకొన్న సంఘటనలో మృతులైన వారి సంఖ్య 162కు పెరిగింది. గాయపడిన వారు 71 మందిని అందులో 40 మందికి తీవ్రగాయాలు సంభవించాయనీ తెలిసింది.

పశ్చిమ కియుషూలోని ఒమురా నగరం వద్ద బొగ్గుగనిలో ప్రేలుడు ప్రమాదంవల్ల చనిపోయినవారి సంఖ్య 447 వరకూ ఉన్నట్లు గనుల కేంద్ర కార్యాలయం వారు ప్రకటించారు. మరో 219 మంది గనికార్మికులు తీవ్రముగా గాయపడ్డారట ప్రమాదము జరిగినప్పుడు భూగర్భంలో పని చేస్తూ మొత్తం 1887 మంది కార్మికులల్లో 8 మంది పత్తా ఇంకా తెలియలేదు. బొగ్గుపులుసు వాయువు పూర్తిగా గనులనిండా వ్యాపించి ఉన్నందున ప్రమాద కారణాలను విచారించడానికి వీలుకలగడం లేదు. ఈ గని ప్రమాదాన్ని విచారించడానికి జపాన్ ప్రధాని హయాటో ఇకెడా 10 మంది సభ్యులుగల ఒక సంఘాన్ని నియమించాడు.

హనుమాన్ భక్త సమాజము

హైదరాబాద్, నవం 11

శ్రీ హనుమాన్ భక్త సమాజములో మహమ్మద్ హనీఫ్ కార్యదర్శి, ఎక్స్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షతన ఈక్రింది కార్యవర్గం ఎన్నుకొనబడినది.

అధ్యక్షుడు జి. నరసింహ, ఉపాధ్యక్షుడు బి. శ్రీరాములు, ముఖ్యకార్యదర్శి ఎ. అలెగ్జాండర్, సహాయ కార్యదర్శి యం. పాండురంగారావు ఐదుగురు వర్కింగ్ సభ్యులు కూడ ఎన్నుకొనబడినారు.

రాష్ట్రపతి అంగరక్షక దళానికి అత్యున్నత స్థాయి బహూకృతి ప్రదానం

న్యూఢిల్లీ, నవంబరు 11

రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ తన అంగరక్షకదళానికి దేశ ఉన్నతాదర్శాలనూ ఆశయాలనూ ప్రతిబింబించగల అత్యున్నత స్థాయి బహుమతిని అందజేస్తూ దేశాన్ని ఎదుర్కొంటున్న ఈ గడ్డుదినాల్లో ధైర్యంతో సాహసంతో కృషి చేయాల్సిందిగా సైనికులను ఈవేళ ఉద్బోధించారు.

రాష్ట్రపతి అంగరక్షక దళం దేశంలోని భారతసైన్యంలో అత్యంతాధికానుభవంగల సీనియరు యూనిట్. రాష్ట్రపతిభవన్ లోని ముందుహాలులో 55 నిమిషాలపాటు నేటి ఉదయం జరిగిన ఉత్సవంలో ఈ యూనిటుకు అత్యున్నతస్థాయి బహూకృతి, రెజిమెంటల్ స్థాయి బహూకృతి ప్రదానము కావించబడ్డాయి.

ఈ బహూకృతులందుకొనే సమయములో "భారతమాతృదేశాన్ని,స్వాతంత్ర్యాన్ని కాపాడేందుకు మా విధ్యుక్తధర్మం పట్ల చిహ్నముగాను, గొప్ప సంప్రదాయాలు, సాహసము, ఆత్మత్యాగాలను నిలువరించుకొని పరిరక్షించుకోగల ప్రతిజ్ఞకు చిహ్నముగాను ఈ బహూకృతులు నిలుచుగాక" అని ప్రార్థన జరిగింది.

ఉత్సవ మందిరములోకి రాష్ట్రపతి రాగానే రాష్ట్రపతి అంగరక్షకదళం అశ్వికవిభాగంవారు జాతీయాభివందనము సమర్పించారు.

రాష్ట్రపతి అంగరక్షక దళాన్ని 1773లో ఏర్పాటుచేశారు.

మచిలీపట్నంవద్ద నౌకల నిర్మాణానికి పారిశ్రామిక క్షేత్రము

జాతీయ హార్బర్‌బోర్డు సభ్యుడు శ్రీభక్తవత్సలం సూచన

మచిలీపట్నం, నవం 11

మచిలీపట్నం రేవుసమీపాన నౌకల నిర్మాణానికై ఒక పారిశ్రామిక క్షేత్రాన్ని ఏర్పాటు చేయాలనీ గుంటూరునుండి మచిలీపట్నం రేవునకు మీటర్‌గేజ్ రైలు లైనును పునరుద్ధరించాలనీజాతీయ హార్బరు బోర్డు సభ్యుడు శ్రీ ఎన్. భక్తవత్సలం ఇక్కడ ఒక ప్రకటనలో అభిప్రాయం వెల్లడించారు.

కాకినాడ, మచిలీపట్నం రేవులనిమిత్తం పోర్టుట్రస్టుల్ని ఏర్పాటు చేయాలనీ ఆంధ్రప్రదేశ్‌లో తీరప్రాంతమందు మధ్యఉన్న రేవులకు మైనర్ రేవులకు ఆర్థికసహాయం చేయాలనీ ఆయన సూచించారు. ఈ ప్రశ్నలన్నీ రేవు కండ్లాలోజరిగే జాతీయ హార్బరుబోర్డు సమావేశంలో చర్చకు రాగలవని కూడా శ్రీ భక్తవత్సలం వెల్లడించారు.

ఆంధ్రప్రదేశ్‌నుండి పొగాకు ఎగుమతి చేయడానికి ఓడరేవును అభివృద్ధి పరచడానికి గోదావరీ ముఖద్వారం సర్వే జరిపేందుకుకూడా రేపటి సమావేశంలో అభ్యర్థించబడుతుందని ఆయనతెలిపారు.

రేపటి సమావేశానికి రేవుపట్టణాల మంత్రి మీర్‌అహ్మదలీఖాన్ కూడా హాజరవుతారు.

మానవసేవే రెడ్‌క్రాస్ లక్ష్యం

శతాబ్ద్యుత్సవాలలో ప్రముఖుల ప్రసంగాలు

సికింద్రాబాద్, నవం 11.

ఇటీవల మాస్కోలోఅగ్రరాజ్యాలు అణ్వస్త్ర పరీక్షల పాక్షిక నిషేధఒప్పందంపై సంతకాలు చేసినందుకు ప్రశంసిస్తూ, అది ప్రపంచంలోని "వివేక వంతులు" సాధించిన విజయమని రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి అభివర్ణించారు.

ప్రస్తుత యుగములోనే యుద్ధకాలములో బాంబుల వాడకంపై నిషేధం అమలు కాగలదని ఆయన ఆశాభావం వ్యక్తపర్చారు.

రెడ్‌క్రాస్ సంస్థ శతాబ్ద్యుత్సవాలకు శ్రీ సంజీవరెడ్డి ప్రారంభోత్సవం చేస్తూపైవిధంగా అన్నారు. గవర్నర్ శ్రీ నగేశ్ అధ్యక్షత వహించారు. శాంతికాలంలోనూ రెడ్‌క్రాస్ సేవలు అవసరమని, ఆయన పేర్కొన్నారు. ప్రపంచం ప్రస్తుతం అనంతమైన క్లిష్ట సమస్యలను యెదుర్కొంటున్నదని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో రెడ్‌క్రాస్ ప్రాముఖ్యాన్ని నొక్కి చెపుతూ, అక్కడ పెక్కుమందికి సేవలు చేసే అవకాశం ఉంటుందని అన్నారు.

చైనా దురాక్రమణ సందర్భములో రెడ్‌క్రాస్ చేసిన సేవలను గవర్నర్ శ్రీ నగేశ్ ప్రస్తుతించారు.

మత, వర్ణ విచక్షణారహితంగా మానవాళికి సేవచేయడమే రెడ్‌క్రాస్ ప్రధానోద్దేశ్యమని ఆయన అన్నారు.

హైదరాబాద్ రెడ్‌క్రాస్‌సంస్థ బ్లడ్ బ్యాంకులు నిర్వహించినందుకు ఆయన ప్రశంసించారు.

ఆరోగ్య మంత్రి శ్రీ శివరామప్రసాద్ సాగతం చెప్పారు. ఈ ఉత్సవాలను పురస్కరించుకొనిపాఠశాలల్లో కళాశాలలలో రెడ్‌క్రాస్ ఏర్పాటు చేసిన పోటీలలో విజేతలైనవారికి శ్రీమతి రాజకుమారి శ్రీ నగేశ్ బహుమతి ప్రదానం చేశారు. మాజీ మేయర్ రాణి కుముదినీదేవి కూడా ఈ సందర్భములో రాష్ట్రములోనిరెడ్‌క్రాస్ కార్యక్రమాన్ని వివరించారు. రెడ్‌క్రాస్‌సంస్థ వ్యవస్థాపకుడు హెన్రీ డూనంట్ ఆయిల్ చిత్రాన్ని శ్రీమతి ప్రభావతి దేవి, రాజకుమారి శ్రీ నగేశ్‌కు అందజేశారు.

వేముల సర్వేలో గ్రామ సహాయక శిక్షణ శిబిరం

(గోలకొండపత్రికవిలేఖరి)

పాడ్‌నగరి, నవం 11

పాడ్‌నగర్ పంచాయతీసమితిలోని వేములనర్వ గ్రామములో గ్రామసహాయక శిక్షణ శిబిరం నిర్వహించబడినది దాదాపు 56 మంది గ్రామసహాయకులు ఈశిక్షణ శిబిరములో పాల్గొన్నారు. గ్రామసర్పంచ్ శ్రీ బచ్చిరెడ్డి ఈ శిబిరమునకు ప్రారంభోత్సవం గావించారు శ్రీరామ్‌దేవ్ రెడ్డి సమితి అధ్యక్షులు ఈ శిబిరములో ప్రసంగిస్తూ అభివృద్ధిప్రణాళికల సాధించుటలోగ్రామసహాయకులబాధ్యతలుచాలాకలవనివాటిని నెరవేర్చుటలో గ్రామసహాయకులు సేవాభావముతో కృషి చేయాలని వివరించారు. ఈ మూడు రోజుల కార్యక్రమములో బ్లాక్‌లోని ఆయా అభివృద్ధి శాఖల విస్తరణ అధికారులు తమతమ శాఖలను గూర్చి వాటి అభివృద్ధి అమలుకై ఉపన్యాసములు గావించారు. ఈ సందర్భములో ఒకవ్యవసాయ ప్రదర్శనశాల ఏర్పాటు చేయబడినది పరిసర గ్రామ ప్రజలు ఈ ప్రదర్శనశాలను శ్రద్ధతో చూచారు. ఈశిక్షణ శిబిర అంతములో శ్రీ దశరథ్ కృతజ్ఞత తెలిపారు.

వట్టిపల్లిలో యవకమండలి ప్రారంభోత్సవం

నాగర్ కర్నూల్ తాలూకాలోని రేవల్లి పంచాయతీసమితిలో గల వట్టిపల్లి గ్రామములో యవక మండలి ఏర్పాటు చేయబడినది. ఈ మండలికి యస్. రాములు అధ్యక్షుడుగా శ్రీపతిరావు కార్యదర్శిగా ఎన్నికయినారు. ఈ సందర్భములో జరిగిన సమావేశానికి బి. డి. ఓ. జి.యం.ఖాన్ అధ్యక్షత వహించారు. సమితి అధ్యక్షులు ఎ. రామచంద్రారెడ్డి ప్రారంభించారు. సమితి ఉపాధ్యక్షులు హన్మంతరావు బీర్‌బల్ స్వాగతము చెప్పారు.

శ్రీ పతిరెడ్డి, కె. వెంకటరత్నము, నాగభూషణం యువకమండలి ప్రాముఖ్యం గూర్చి ప్రసంగించారు

అచ్చంపేట సమితి

అచ్చంపేట పంచాయతీ సమితిలోని ఆయా పాఠశాలల అభివృద్ధికై పాఠశాలల అభివృద్ధి సంఘసమావేశంఒకటి బ్లాకుస్థాయిలో జరిగినది. జిల్లాపరిషత్తు అధ్యక్షులు కె.రామచంద్రారెడ్డి అధ్యక్షత వహించారు. మహబూబునగరం జిల్లా కలెక్టరు గులాం దస్తగీర్ ఖురేషీ

(4 వపేజి చూడుడు)

మధ్యప్రాచ్య రైల్వేమండలం స్థాపనకింకా సమయం రాలేదని శ్రీరామస్వామి

విజయవాడ, నవం 11

విజయవాడనుండి మద్రాసువరకు గల 275మైళ్ళపొడవు రైల్వేలైనును వైద్యుతీకరించడం నాల్గోప్రణాళికలో సాధ్యంకావచ్చునని కేంద్రరైల్వేశాఖ ఉపమంత్రి శ్రీ ఎస్. వి. రామస్వామి నిన్న విలేఖరుల గోష్ఠిలో వెల్లడించారు ఈ అంశాన్నిసాల్గో ప్రణాళికలో చేర్చేందుకురైల్వే మంత్రిత్వశాఖ ఆలోచిస్తున్నట్లు కూడా ఆయన చెప్పారు. రైల్వే లైను వైద్యుతీకరణకు పెట్టుబడి వ్యయం ఎక్కువగానే ఉంటుందనీ అయినప్పటికీ రైళ్ళ నిర్వహణ వ్యయం తగ్గుతుందనీ పైగా సత్వరప్రయాణాలు వీలుపడుతాయనీ శ్రీ రామస్వామి పేర్కొన్నారు.

విజయవాడ, సికింద్రాబాద్, గుంతకల

గురువారం వరకు ప్రతిరోజు
ఉ॥ 10-30 మరియు 2-15
ప్రత్యేక ఆటలు:
హైదరాబాద్ మూవీస్:
జల్సా రాయుడు
తా: జగ్గయ్య, జమున, గుమ్మడి, కన్నాంబ, ముక్కామల.
సంగీతం: వేణు. దర్శకత్వం: చాణక్య.
రాహత్ మహల్
ముషీరాబాద్, హైదరాబాద్.

15 వ వారం
శ్రావ్యమైన పాటలు
కడుపుబ్బ నవ్వించు హాస్యం
రావల్ ఫిల్మ్స్:
దిల్ హి తో హై
* రాజ్‌కపూర్, నూతన్, ప్రాణ్, నజీర్ హుసేన్, సవితా ఛటర్జీ.
జమ్‌ఖుద్ - హైదరాబాద్
ఆటలు: 3-30, 6-30, 9-30.
గుల్జార్ బౌరంగాబాద్. లిబర్టీ నాందేడ్
-శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల.

7 వ వారం
సమర్పణ: లక్ష్మీ ప్రొడక్షన్స్
లక్షాధికారి
సాగర్ - హైదరాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30
లక్ష్మి వరంగల్ మోహన్ నిజామాబాద్
—వాణి విడుదల

9వ విజయవంతమైన వారం!
గోకుల్ ప్రొడక్షన్స్:
శ్రీ తిరుపతమ్మ కథ
అమర్ - చిక్కడపల్లి
ఆటలు: 6-00, 9-30.
2వవారం: ప్రభాత్ - నిజామాబాద్
తరువాత మార్పు:
వెంకటలక్ష్మి - ఖమ్మం మెట్టు.
—పూర్ణా పిక్చర్స్ విడుదల.

24 వ వారం!
రాజలక్ష్మి ప్రొడక్షన్స్ వారి
చదివిపోటు
ప్రభాత్ హైదరాబాద్ సెలెక్టు బొలారం
ఆటలు: 2-45, 6-00, 9-30.

33 వ..... వారం.....!
రీగల్ 6. మరియు 9-45
లలితా శివజ్యోతి ఫిల్మ్స్ వారి:
లవకుశ
—ధర్మియా విడుదల,

6 వ సంయుక్త వారం
ఫిల్మ్స్ అండ్ టెలివిజన్ (62)
* **ఉస్తాదోంకే ఉస్తాద** *
తా॥ అశోక్‌కుమార్, ప్రదీప్‌కుమార్, షకీల్, జానీవాకర్, హెలెన్, అన్వర్, షకీలాబాను, షేక్ ముఖ్తార్.
ప్యాలెస్ హైదరాబాద్ అలంకార్ సికింద్రాబాద్
ఆటలు: 3-30, 6-30, 9-30.
—మ్యూజికల్ ఫిల్మ్స్ విడుదల.

5 వ సంయుక్త వారం
ఎవరెస్టు పిక్చర్స్: **సునేరి నాగిన్**
(కలర్‌లో 9 రీల్స్ గలవు)
దర్శకత్వం: బాబూభాయ్ మిస్త్రీ. సంగీతం: కళ్యాణ్‌జీ ఆనంద్‌జీ.
రాయల్ హైదరాబాద్ కృష్ణా హైదరాబాద్ నటరాజ్ సికింద్రాబాద్
ఆటలు: 3-30, 6-30, 9-30.
—శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల.

ఆర్మూరు మున్సిపాల్టీ వ్యవహారాలు

(గొలకొండ పత్రిక విలేఖరి)

నిజామాబాదు, నవంబరు 11

ఆర్మూరు మునిసిపాల్టీ ఎన్నికలు కాంగ్రెసుపార్టీ ప్రతిపాదికపైన జరుగలేదు. కాంగ్రెసు పార్టీ రెండు గ్రూపులుగా చీలిఎన్నికలరంగములో దిగినది. అప్పటినుంచి మునిసిపాల్టీలో రెండు గ్రూపులు హోరాహోరిగా పరస్పరం సంఘర్షించుకుంటున్నాయని పట్టణ ప్రజలు పేర్కొంటున్నారు. ఈమధ్య చైర్‌మన్ శ్రీ దేవిదాస్ శర్మపై అవిశ్వాస తీర్మానముకూడా తేబడినది. కాని ఆ తీర్మానం కేవలం ఒక్క ఓటు మెజార్టీతో వీగిపోయినదని తెలుస్తున్నది. మళ్ళీ అవిశ్వాస తీర్మానంతెచ్చుటకు ప్రయత్నాలు జరుగుచున్నట్లు మరోవార్త తెలుపుతున్నది. అధ్యక్షుల (దేవదాస్ శర్మ) వర్గంనుంచి కొందరు చీలిపోయి ప్రతిపక్ష వర్గంతో పొత్తు పెట్టుకున్నారట కూడా.

దాదాపు రెండు నెలల తదుపరి ఇటీవల సర్వసభ్యసమావేశం జరిగినది. ఈ సమావేశంలో 13 గురు సభ్యులు పాల్గొన్నారు. అందులోని 8 మంది సభ్యులు అజండాలోలేని కొత్త తీర్మానాలను ప్రవేశపెట్టమని అధ్యక్షులపై ఒత్తిడి తెచ్చారు. ఈ తీర్మానాలు న్యాయరీత్యా చేర్చవచ్చునని ప్రతిపక్ష వర్గ సభ్యులు కోరినారట. చైర్‌మన్ కొన్ని కారణాలచే సమావేశమును వాయిదా వేశారు. వాయిదా వేసిన అనంతరం చైర్‌మన్ బయటికి వెళ్ళుచుండగా ఒక ప్రతికూలవర్గ సభ్యుడు తీవ్రముగా వాగ్వివాదానికి దిగినట్లు తెలుస్తున్నది. తదుపరి ఈ 8 సభ్యులు, ఉపాధ్యక్షులు శ్రీ సదకు బాబన్న అధ్యక్షతన సమావేశంజరుపుకున్నారు. అందులో అట్టి ఏడు తీర్మానాలను ఆమోదించినారు. తదుపరి జరిగిన మీటింగ్‌లో ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు కూడ ఉండినట్లు తెలుస్తున్నది. చైర్‌మన్‌కు కమిటీ ఇచ్చిన హక్కులను వాపసు తీసుకొనుటకు తీర్మానించారు. ఈ సమావేశంలో మూడు స్థాయి సంఘాలనుకూడ ఎన్నుకున్నారు. పట్టణ అభివృద్ధికి మునిసిపాల్టీ గట్టి కృషి చేయవలయుననీ కాని గ్రూపుల కీచులాటలతో వారి కార్యక్రమము చాలవరకు కుంటుపడుచున్నదనీ, ప్రజలలో కూడ ఒక అసంతృప్తి బయలుదేరినదనీ పరిశీలకులు భావిస్తున్నారు. ప్రభుత్వము మునిసిపాల్టీ వ్యవహారములపై తగు పరిశీలనచేసి చర్యగైకొనవలయునని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

.....

నిజామాబాద్ వర్తక సంఘ ఎన్నికలు

నిజామాబాద్, నవం 11

నిజామాబాదు వర్తక సంఘం ఎన్నికలు ఈనెల 5వ తేదీన జరిగి ఈ దిగువ కార్యవర్గం ఎన్నుకోబడింది.

అధ్యక్షుడు: మన్సూరాంజీగుప్త, ఉపాధ్యక్షులు: సుఖదేవ్ జిమూతా, పార్సీబాలరాజయ్య, గౌరవప్రధాన కార్యదర్శి: వామన్ దాస్ షా, సంయుక్త కార్యదర్శులు: వి.డి. షా, జైరాంభాయి. కోశాధికారి: నాగన్న న్యాయసలహాదారు: గోవర్ధన్ లాల్ జీ మరి 9మంది కార్యవర్గసభ్యులు.

భారతీయులకు రోటరీ స్కాలర్ షిప్పులు

అమెరికాలో ఉన్నతవిద్యాభ్యాసానికి తోడ్పాటు

ఈవన్ స్టన్ (ఇలినాయ్), నవంబరు 11

ప్రపంచమంతటా క్లబ్బులున్న అంతర్జాతీయ రోటరీ క్లబ్బు నేడు ప్రకటించిన స్కాలర్ షిప్పులు పొందిన వారిలో అయిదుగురు భారతగ్రామ్య యేట్ విద్యార్థులున్నారు.

అంతర్జాతీయ సద్భావాభివృద్ధి కోసం రోటరీక్లబ్బువారు రోటరీ ఫౌండేషన్ ఫెలోషిప్స్ పేరుతో ఈ స్కాలరుషిప్పులు ఇస్తుంటారు. భారత విశ్వవిద్యాలయాలలో చదవడానికి అయిదుగురు అమెరికమలకు కూడా స్కాలర్ షిప్పులిచ్చారు. వారిలో ఒకాయన లిటిల్ రాక్ (ఆర్కన్సాస్) నివాసియైన జాన్ ఎం, కార్లెండ్ మద్రాసు విశ్వవిద్యాలయంలో చేరుతారు.

భారతీయుల పేర్లు ఇవి:

చంద్రి ఎం. వర్మ హైదరాబాదు, ఇలినాయ్ లెక్నాలజీ ఇన్‌స్టిట్యూటులో చదువుతారు. ప్రవీణ్ ఎం. దేశాయ్ మద్రాసు, మాంచెస్టరులో ఇంగ్లండు, ఉన్న విక్టోరియా యూనివర్సిటీలో చదువుతారు. మైసూరు జి.ఎం. నరసింహస్వామి బెంగుళూరు. హార్వర్డు యూనివర్సిటీలో చదువుతారు. మిస్ భూపాలం తె. పుష్పావతి బెంగుళూరు, కోపెన్ హాగన్ డెన్మార్కు, యూనివర్సిటీలో చదువుతారు, జాస్పర్ నాహ్మి పానిపట్, పంజాబు, పెన్సిల్వేనియా యూనివర్సిటీలో చదువుతారు.

ఈసంవత్సరం మొత్తం 3,80,000 డాలర్ల విలువకు 35 దేశాలలోని 135 మంది విద్యార్థులకు ఈ స్కాలరుషిప్పులిచ్చారు. 1964-65 విద్యాసంవత్సరములో వారు విదేశాలలో 125 విశ్వవిద్యాలయాలలో చేరుతారు. రోటరీ స్కాలరు షిప్పులు ప్రారంభమైన 1947నుంచి మొత్తం 1860మందికి స్కాలరు షిప్పులిచ్చారు. వాటిమొత్తంవిలువ 48లక్షల డాలర్లు.

ప్రపంచమంతటా రోటరీ క్లబ్బులు 129 దేశాలల్లో 11550 క్లబ్బులు ఉన్నాయి. వాటిలో మొత్తం 5,40,000 మంది వ్యాపారస్తులు, ఉద్యోగులు మొదలయినవారు సభ్యులు.

—....

అంధులకువ్యవసాయం నేర్పే కేంద్రం

న్యూఢిల్లీ, నవం 11

గ్రామాలలోని అంధులకు వ్యవసాయ పద్ధతులలో శిక్షణఇచ్చే కేంద్రమును దక్షిణఅరేబియా సమాఖ్యలోని బీహన్ లో నెలకొల్పనున్నారు. అంధుల సంక్షేమానికి కృషి చేసే బ్రిటిష్ రాయల్ కామన్ వెల్త్ సొసైటీ ఏర్పాటుచేసిన ఇట్టి కేంద్రములలో ఇది 21వది.

ఈ కేంద్రంలో సంవత్సరానికి 50 మందికి శిక్షణఇస్తారు. స్వగ్రామాలకు తిరిగి వెళ్ళి స్వయంగా వ్యవసాయము చేసుకొనడానికి అవసరమయ్యే పనులన్నీ ఇక్కడ అంధులకు నేర్పుతారు. అంధులకు గుడిసె నిర్మించుకొనే పద్ధతులూ, బుట్టలుఅల్లడం, పంటలు పండించడంపంటివన్నీ నేర్పుతారు. ఈ కృషి అంతటితో ఆగదు. శిక్షణపొందిన అంధులు స్వగ్రామాలకు తిరిగి వెళ్ళిన తరువాత ఆయాపద్ధతులను గ్రామాలలోని ఇతరులు నేర్చుకొనే ఏర్పాట్లు జరుగుతవి.

అంధులకు వ్యవసాయ పద్ధతులను నేర్పే కేంద్రములు ఇండియా, ఘనా, కెన్యా, ఉగాండా, టాంగనీకా, న్యాసాలెండ్, ఉత్తర రొడీషియా, మలయా, సాభా, ఏడెన్‌లలో ఉన్నవి. సియరాలియోఫ్, గాంబియాలలో త్వరలో ఇట్టి కేంద్రములు ఏర్పడనున్నవి.

—

సుల్తాన్ బజారు ఆర్యసమాజంఎన్నికలు

హైదరాబాద్, నవంబరు 11

గత మూడు సంవత్సరాలుగా కంట్రోలు కమిటీ క్రింద పనిచేయుచున్న సుల్తాను బజారు ఆర్యసమాజంసభ్యులు మొన్న శనివారంనాడు సమాజ భవనములో సమావేశమై, ప్రశాంతంగా, ఏకగ్రీవంగా ఎన్నికలు జరుపుకున్నారు. కంట్రోలు కమిటీ సభ్యులు శ్రీ ఎస్. వెంకటస్వామి, శ్రీ శాకూరువుమ్రావ్ సింగ్ ఎన్నికల కార్యక్రమాన్ని నిర్వహించారు. దిగువ తెలిపిన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోబడింది:

అధ్యక్షుడు శ్రీ బ్రిజ్ లాల్ జీ తెహ్రూ, ఉపాధ్యక్షులు శ్రీ ఖండేరావ్ జీ కులకర్ణి, శ్రీ మధుసూదన చతుర్వేది, కార్యదర్శి శ్రీ దేవ్‌నాథ్ ఆర్య, ఉపకార్యదర్శులు శ్రీ సిద్ధీరాం ఆర్య, శ్రీ కాంతిచంద్, కోశాధికారి శ్రీ బాబూలాల్ ద్వివేది, గంధాలయాధ్యక్షులు శ్రీ లక్ష్మణసింగ్, నారాయణరావు పావర్ వీరుగాక ఇంకా అయిదుగురు సభ్యులు ఎన్నుకోబడినారు.

కరీంనగరంజిల్లాలో పునాస పంటలకు విపరీత నష్టం

కరీంనగర్, నవం 11

కరీంనగరుజిల్లా సర్వోదయ మండలి అధ్యక్షుడు శ్రీ బి. వెంకట రామారావు యిలా ప్రకటన చేస్తున్నారు:-

"కరీంనగరంజిల్లాలో చాలా చోట్ల ముఖ్యంగా నుస్తులాపురం బ్లాకులో అనావృష్టి వల్లను సకాల వర్షములు లేనందునను మొత్తం పునాస పంటలకే నష్టము సంభవించినది. సాగు చేయబడి నంతవరకు ఆలీ పైరులు కూడా రైతులకు చాలా నష్టము కలిగించునంతటి పరిస్థితిలో ఉన్నది. ఇటీవల కురిసిన వర్షాలతో కొంత లాభము చేకూరినట్లయింది. ప్రభుత్వం రైతులమ శిస్తు మాఫీ చేయటయే గాక అన్ని విధాల రైతులకు సహాయ పడవలసిన అవసరం కలదు. ఇలాంటి సందర్భాలలో కూడా కొన్ని చోట్ల ప్రభుత్వాధికారులు తక్కావీల వసూళ్ళ కొరకు ప్రయత్నిస్తున్నట్లు తెలియచున్నది. అలా జరిగిన పక్షమున మూలిగే నక్కపై తాటికాయ పడినట్లున్నది. కావున ఇలాంటి ప్రయత్నములను విరమించవలయునని ప్రభుత్వం సకాలమున తగిన సహాయమును రైతుల కందించగలందులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ బి. రాజారాం విజ్ఞప్తి

శాసన సభ్యులు శ్రీ బి. రాజారాం ఒక పత్రికా ప్రకటనలో ఇలా పేర్కొన్నారు:-

"నేను కొందరు కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి సుల్తానాబాదు తాలూకాలోని రామగుండం, పెద్దపెల్లి, కూనారం ప్రాంతాలకు చెందిన కొన్ని గ్రామాలు పర్యటించాను. అతి వృష్టివల్ల సెనగపంట రేగడిభూములు నీటిమయమై మొలకలు నశించినవి. అంతకుముందు గల అనావృష్టి వల్ల వరి, జొన్న, నువ్వు, పప్పు, ధాన్యపు పంటలు సంపూర్తిగా ఎండి పోయినవి. రైతులకు, పశువులకు పెద్ద నష్టము వాటిల్లినది.

ఈ సందర్భంలో రైతులవద్ద చేయవలసిన తక్కావీ వసూళ్ళు గడువును పొడగించవలయునని రెవెన్యూమంత్రి శ్రీ యస్. రాంచంద్రారెడ్డిని కలిసి విన్నవించుకున్నాను. జిల్లాకలెక్టరును, తహసీలుదార్లను ఈవిధంగా అతివృష్టి అనావృష్టుల వల్ల దెబ్బతిన్న గ్రామాలను పర్యటించి రైతులకు పన్నులు మాఫీ చేయించి, తక్కావీ వసూళ్ళు ఆపు చేయించి, మరికొన్ని అప్పులుఆదనముగాయిచ్చునట్లు ఆర్డర్లు జారీ చేయవలయునని ప్రభుత్వము దృష్టికి తెస్తున్నాను".



హైదరాబాద్-ఎ

బుధవారం నవంబరు 13

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ, 6-40 ఆం-వా, 6-45 భక్తిరంజని: భాగవత సుక్తావళి, 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 లలితా పంచనదన్, 7-30 జె. ఎమ్. డొమింగో: వయొలిన్, 8-00 ఆం-వా, 8-15 దేశభక్తి గీతాలు, 9-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మ॥ 11-40 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ), 12-10 ఉన్నత పాఠశాలలకు 12-30 కార్మికుల కార్యక్రమం, (విజయవాడ నుండి రిలే, 1-00 మహిళా సమాజం, 1-30 జె. ఎమ్. డొమింగో: వయొలిన్, 1-40-హిం-వా, 1-50 తె-వా, 2-00 హైదరాబాదు బివలె, 2-10 ఉ-వా, 2-20 హైద్రాబాదు బివలె, 2-30 ప్రసారసమాప్తి,

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ప్రస్తుతాంశం, 6-20 కన్నడ శోతలకు. 7-00 తె-వా, 7-15 ప్రసంగం, (హిందీ,) 7-30 హైదరాబాదు బివలె, 8-00 నాటిక(విజయవాడనుండి రిలే), 8-30 ఢిల్లీ నుండి రిలే, 8-55 ప్రస్తుతాంశము, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 ఢిల్లీ నుండి రిలే, 10-05 ఖ్వామీగీత్, 10-15 జె. ఎమ్. డొమింగో: వయొలిన్, 10-30 ఆం-వా, 10-35 వాతావరణసూచన, ప్రసార సమాప్తి జనగణమన.

హైద్రాబాద్-బి

కడప

262.1 మీ (1190 కిలోసై)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)

(హైదరాబాదు మాతమే)

89.42 మీ (3355 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాదు ఎవలె, 7-45 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

8-00 హైదరాబాదు ఎవలె 9-00 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 11-40 హైదరాబాదు ఎవలె, 12-10 రామాయణ కథ, 12-30 హైదరాబాదు ఎవలె, 2-00 వాతావరణ సూచన, లలితా పంచనదన్, 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాదు ఎవలె, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము. 7-30 లలితా పంచనదన్, 8-00 హైదరాబాదు ఎవలె, 9-15 భారత్-చైనాభూతం, 9-25 విరామ సంగీతము, 9-30 హైద్రాబాద్ ఎవలె, 10-05 ఎస్. సి. సత్యనారాయణ, 10-30 హైద్రాబాద్ ఎవలె, 10-35 వాతావరణసూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

విజయవాడ

(357.1 మీ 840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 ప్రసార విశేషాలు, 6-40 ఆం-వా 6-45 భక్తిరంజని: (హైదరాబాదు నుండిరిలే), 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 చతురంగము కదంబ కార్యక్రమము, 7-30 అల్లం కోటీశ్వరరావు: గోటువాద్యం, 8-00 ఆం-వా, 8-15 దేశభక్తి గేయాలు (హైదరాబాదు నుండి రిలే), 8-30 హైదరాబాదు ఎవలె, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-30 రాష్ట్రగానం, 11-40 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాదు నుండి రిలే), 12-10 భారత దేశం: చైనా భూతము, 12-20 లలిత సంగీతం, 12-30 కార్మికుల కార్యక్రమం, 1-00 మహిళా సమాజం (హైద్రాబాదు నుండి రిలే), 1-30 ఫిల్మ్ సంగీతం, 1-40 హిం-వా 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 నేటి విశేషం, 6-20 గ్రామస్థుల కార్యక్రమం, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 బొమ్మరిల్లు పాటలు, 7-45 రణదుందుభి, 8-00 ప్రతిజ్ఞా యౌగంధరాయణం నాటిక, 8-30 ఢిల్లీనుండి రిలే, 8-40 వాద్యబృందం, 8-55 ప్రస్తుతాంశం, 9-00 ఆం-వా, 9-15 భారత్-చైనాభూతం, 9-25 మణిమాల, 9-30 ఢిల్లీ నుండి రిలే, 10-00 అల్లం కోటీశ్వరరావు, 10-30 ఆం-వా, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి జనగవమణ.

.....

ప్రకృతి వైద్యశాలలో "డయబిటిస్" పరిశోధన

రాష్ట్రప్రభుత్వంచే 10 వేలు గ్రాంటు

హైదరాబాద్, నవం 11

అమీరుపేటలోని ప్రకృతి వైద్యశాలలో గత నాల్గు సంవత్సరాలుగా "డయబిటిస్" వ్యాధికి పరిశోధనలు జర్గుతున్నాయి. ఈపరిశోధనలకుగాను రాష్ట్రప్రభుత్వం ఈ సంవత్సరం 10 వేల రూపాయలు గ్రాంటుగా మంజూరు చేసింది.

ఈ పరిశోధనలకుగాను ప్రకృతి వైద్యశాలలో ఉచిత వసతి చికిత్సా సౌకర్యాలతో 10 పడకలు కేటాయించారు.

—

హిందూమత కేంద్ర సంస్థాపనకు నిర్ణయం

తిరుపతి, నవం 10

హిందూమత కేంద్రసంస్థ నొకదానిని తిరుపతి దేవస్థానం స్థాపించటానికి నిశ్చయించినట్లు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ సి. అన్నారావు ఇటీవలనే విలేఖరులకు తెలిపారు.

హిందూమత ప్రచారంగురించి చెపుతూ, రామకృష్ణామిషన్‌తోసంప్రదించి తనను అడుగుకొనుగాను పథకాన్నొకదానిని తయారు చేయవలసిందని కోరటము జరిగిందన్నారు.

రోదసీ యాత్రికుల వివాహం

ఆండ్రియన్ నికోలియేవ్ శాశ్వత బ్రహ్మచారిగా వుంటాడని మేమనుకున్నాము. జూన్ 17 వ తేదీన రోదసిలో ప్రయాణిస్తూ వాలెంటీనానికోలియేవ్‌కు శుభాకాంక్షలు పంపింది. ఆనందేశం, పెన్సిలుతోవ్రాయబడివున్న ఆమె ఫొటో ఒకటి అతని టేబిలుమీద వున్నవి. అంటే వాల్యామన బ్రహ్మచారిని గురించి రోదసిలోకూడా ఆలోచించిందన్న మాట. వాల్యాకంటే ఉత్తమ సహధర్మచారిణి తనకొరకు లభించరని ఆండ్రియన్ నికోలియేవ్ కూడా నిశ్చయించుకున్నట్టుగా వుంది.

నిన్న మేము వెళ్ళేసరికి వివాహవాహనాన్నాహాలు ముమ్మరంగా జరుగుతున్నాయి. వివాహసన్నాహాలు రోదసీయాత్రా సన్నాహాలకంటె క్లిష్టంగా వున్నాయని వాల్యా ఆండ్రియన్‌లు హాస్యానికి మాతో అన్నారు.

ఆండ్రియన్ తల్లి సంతోషానికిమేర లేకుండా వుంది. ఈ వృద్ధమాత తన అనుభవాలేవో మాతో చెప్పింది. చివరికి తనకొడుకు పెళ్ళిచేసుకోబోతున్నందుకు ఆమె ఆనందంతో ఉప్పొంగిపోయింది.

"ఈ శుభదినంకోసం నేను బతికి వున్నందుకు నా కెంతో ఆనందంగా వుంది. మిమ్మల్ని నేను ఆశీర్వదిస్తున్నాను. ఆండ్రియన్ రోదసీయాత్రకోసమై నేనుచాలకాలంవేచివున్నాను. నేనతని పెళ్ళికోసమై యింకా ఎక్కువ కాలమే నిరీక్షిస్తూ వచ్చాను. మీరు ప్రేమానుబంధంతో ఒకరికొకరు తోడ్పడుతూ పుత్రపౌత్రాభివృద్ధిని పొందాలని ఆశీర్వదిస్తున్నాను. మీరువోయింగా వుండడమే మా కానందం. నూరేళ్లు బ్రతకండి సుఖంగా వుండండి" అన్నదామె.

ఆవేళ ఆదివారం. గ్రిబొయేదోవ్ వీధి పువ్వులతో అలంకరించబడింది. ఈ వీధిలో పెళ్ళివారి టిముందు యెన్నో మోటారు కార్లు నిలబడి వున్నాయి. జనం గుంపులు గుంపులుగా హుషారుగా వున్నారు. రోదసీయాత్రికుల వివాహం జరగనుంది. తెరష్కోవా నికొలయేవ్‌లు కారులోంచి దిగే సరికి జనం వారిమీదపువ్వులజల్లి హర్షధ్వానాలు చేశారు. తెరష్కోవాసాంప్రదాయకమైన తెల్ల దుస్తులుధరించింది. నికోలియేవ్ నల్లటి సూటు తెల్లషర్టు, తెల్ల టై, బూడిదరంగు ఓవర్‌కోటు వేసుకుని వున్నాడు. వారెంతో అందంగా వున్నారు.

వారివెంట వారి తల్లులూ, బంధుమిత్రులూ వున్నారు. నికొలయేవ్ వాలెంటీనాకు తెల్లని చామంతి పూలగుత్తిని అందించాడు. పన్నెండు గంటల ఇరవైనిముషాలకు పెళ్ళిరిజిష్టరులో వధూవరులిద్దరూ సంతకాలు పెట్టేరు.

మాస్కో పురవాసులతరఫున మాస్కో మేయరు వాదిమిర్ ప్రొమిస్లావ్, యువ కమ్యూనిస్టులీగ్ నాయకుడు వాదిమ్ సాయుషేవ్, మా అధికారి లెఫ్టినెంట్ జనరల్ కమనిన్ దంపతులను అభినందించారు. పియానోమీద చైకోవిస్కీ సంగీతం ఆలపించబడింది. వాతావరణం ఆనందోత్సాహాలతో నిండిపోయింది. నూతన దంపతులకు శుభాన్ని ఆకాంక్షిస్తూ మేము టోస్టులు స్వీకరించాము. వారుబయటికి కారువద్దకు రాగానే ప్రజలు హర్షధ్వానాలు చేశారు.

వారు బంధుమిత్రసమేతంగా లెనిన్ కొండమీద ఏర్పాటయిన విడిదికి వెళ్ళేరు. వివాహ సందర్భంగాజరగే విందులకోసం ఏర్పాటయిన ప్రభుత్వ భవనమిది - మొదట కృశ్చేవ్‌సతీమణి నానా కృశ్చేవాతో కలిసి నూతన దంపతులూ, నికితాకృశ్చేవ్‌తో కలిసి నూతన దంపతుల తల్లులూ ముందు నడువగా, వారి వెంట నూతన దంపతుల బంధువులూ, వారి వెంట మేమంతానూ మధ్యాహ్నం 2 గంటలకు యీ భవనంలో ప్రవేశించాము. సోవియట్ దేశ సుప్రీం సోవియట్ అధ్యక్షవర్గ సభ్యుడు క్లిమెంట్ ఒరోషిలోవ్ మొట్టమొదట దంపతులను అభినందించారు. తర్వాత అనేకమంది బంధువులూ మిత్రులూ ముందుకువచ్చి అభినందనలు తెలియజేశారు. పొలపీక నోట్లో పెట్టుకుని వున్న పసిపాపబొమ్మ మొదట బహుమతిగా వారికి బహూకరించ బడింది.

రోదసీ నౌకల చీఫ్ డిజైనరూ, కాస్మోనాట్స్ సిద్ధాంతకర్త, వారి అనుచరులూ కూడా అతిథులుగా వచ్చారు.

నికితా కృశ్చేవ్ చేతిలో గ్లాసు పట్టుకుని టేబులు ముందు నిలబడి, యీ రోదసీ స్త్రీ పురుషులు సుఖంగా జీవించాలని శుభాకాంక్షలు తెలియజేశారు. వారి సౌఖ్యానికి అందరూ పానం చేయాలని కోరారు. తర్వాత ఆయన, రోదసీ నౌకా నిర్మాతలకు రోదసీ పరిశోధనలలో పాల్గొన్న వారికీ కార్మిక కర్షకులకూ, మేధావులకూ నూతన దంపతుల బంధు మిత్రులకూ టోస్టును ప్రతిపాదించగా అతిథులందరూ హర్షధ్వానాలు చేశారు.

నూతన దంపతుల తరఫున, రోదసీ యాత్రికులమైన మా అందరి తరఫున యూరీ గగారిన్, నికితాకృశ్చేవ్ ఆదరాభిమానాలకు, ధన్యవాదాలు తెలిపారు. బాల రోదసీయాత్రికులు మీకు కలగాలని ఆయన నూతన దంపతులను ఆకాంక్షించి పరిహాసమాడారు.

— [ఫెర్మన్‌టిటోవ్]

పాఠశాలల అభివృద్ధి సమ్మేళనము

అచ్చంపేట, నవం 11

మహబూబ్‌నగర జిల్లా అచ్చంపేట పంచాయతీ సమితి పాఠశాలల అభివృద్ధి సమ్మేళనము స్థానిక జూనియర్ బేసిక్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో జిల్లాకలెక్టరు శ్రీ గులాం దస్తగీర్ ఖురేషి, చే అక్టోబర్ 31 న ప్రారంభించబడింది. ఈ కార్యక్రమమునకు జిల్లాపరిషత్తు అధ్యక్షులు శ్రీ కె.రామచంద్రారెడ్డి అధ్యక్షత వహించిరి.

ఈ సమ్మేళనములో అచ్చంపేట పంచాయతీసమితిలో వున్న 43 ప్రాథమిక పాఠశాలలలోని ఉపాధ్యాయులు అక్టోబర్ నెలవుఱలో పాఠశాల అభివృద్ధిని గురించి గ్రామ ప్రజలనుండి 11 వేల రూపాయల విలువగల సహాయమునబడసి, పాఠశాలల విద్యాభివృద్ధికి తోడ్పడు పరికరములను తమ తమ పాఠశాలలకు సమకూర్చారు.

కలెక్టరు తమ ఉపన్యాసములో ఉపాధ్యాయులుచేసిన ఈ కృషిని అభినందించి ఇటువంటి సమ్మేళనము ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రప్రథమముగా జరుపబడినదని తెలిపారు. సభాధ్యక్షులు శ్రీ కె. రామచంద్రారెడ్డి ఉపాధ్యాయుల పదవికిగల గౌరవస్థానమును ప్రకటించిరి. శ్రీ బి. దామోదరరెడ్డి (సమితి అధ్యక్షులు), శ్రీ యం. గోపాల్ రెడ్డి, శ్రీ జి. బుచ్చాచారి గూడ ఉపన్యసించారు. శ్రీ దశరథం. (యస్ ఇ ఓ) ధన్యవాదాలు తెలిపారు.

రేవల్లి పంచాయతీ సమితి సర్వసభ్య సమావేశము

మహబూబ్‌నగరు జిల్లాలోని రేవల్లి పంచాయతీసమితి సర్వసభ్యసమావేశం 8వ తేదీన సమితి అధ్యక్షులు శ్రీ పటిగడ్డ రామచంద్రారెడ్డి అధ్యర్యంలో జరుపబడినది సమావేశానికి జిల్లాపరిషత్ అధ్యక్షులుహాజరై సాంప్రదాయపద్ధతిలో సక్రమంగా కొనసాగింప చేయటానికి సమష్టి బాధ్యతలను ఎలా నిర్వహించుకోవాలో విపులముగా వివరించారు గ్రామపంచాయతీ పరిపాలన పటిష్టముగా నిర్దుష్టముగా సాగించుటకుఅధికార అనధికారులు తీసుకొనవలసిన చర్యలు వివరించారు. సమితి విస్తరణ అధికారులకు తగినసూచనలు ఇచ్చారు.

....—

పండిత పప్పు లక్ష్మణ శాస్త్రికి సన్మానం

(గొలకొండపత్రిక విలేఖరి)

మహబూబ్‌నగర్, నవం 11

స్థానిక ఆంజనేయ ధర్మశాలలో పండితపప్పులక్ష్మణశాస్త్రి సన్మానసభ జరుపబడినది. ఈ సభకు శ్రీ పల్లెర్ల జానకిరామశర్మ అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి స్థానిక ప్రముఖులు వకీళ్లు, పత్రికాప్రతినిధులు హాజరయినారు. ప్రార్థనానంతరము శ్రీ పల్లెర్ల శేషయ్యగారు పండిత పప్పు లక్ష్మణశాస్త్రిని పరిచయం చేయించారు. కొంతమంది ప్రముఖుల ఉపన్యాసానంతరం శ్రీ పండిత పప్పు లక్ష్మణశాస్త్రి ఇంగ్లీషు, ఉర్దూ, సంస్కృతం ఆంధ్రభాషలలోగల ధర్మశాలు, ఉపన్యాసాలు అనర్గళముగా చదువుతూ సభికులను ఆనందపరిచారు. వీరి కావ్యగానానంతరం అధ్యక్షపీఠంనుండి పి. జానకిరామశర్మ ప్రసంగిస్తూ పండిత పప్పులక్ష్మణశాస్త్రి కల్వకుర్తి తాలూకాలోని రంగాపురం అను గ్రామ నివాసి అనియు ఒక సాధారణ బ్రాహ్మణ కుటుంబీకుడనియు చిన్నతనమునుండియు ఏకసంత గ్రాహిగా అనేక విషయాలు గ్రహించియీ ఈ నాడు అఖిల భారతంలోగల ప్రముఖులను, గవర్నర్లను, మంత్రులను కలిసి తన పాండిత్యముతో వారిని మెప్పించి సర్టిఫికెట్లుపొందిన ఈలాంటి మహా వ్యక్తికి సన్మానం జరిపించటంచే మహబూబ్‌నగర ప్రజలు గర్వించుచున్నారని వివరించారు. తరువాత నాగిరెడ్డి అను కవి లక్ష్మణశాస్త్రిపై రచించిన నవరత్నపద్యములు వినిపించబడినవి. తర్వాత శ్రీ పల్లెర్ల శేషయ్య పండిత పప్పు లక్షణ శాస్త్రిని పుష్పమాలాలంకృతుని గావించి వస్త్రములతో ఒక పన్నీరు బుడ్డితో అర్ధనూట పదహార్లతో సన్మానించారు.

మెసర్స్ కల్యాణ్‌సూర్యనారాయణ
ఉస్మాన్‌గంజ్ అండ్ కమీషన్ ఏజంటు
నెం. 41412 (42232)
హైదరాబాద్, నవంబరు 11
(క్వింటల్ ధరలు)

నేటి నుండి
భాస్కర్ ప్రొడక్షన్స్:
చెఱపకురా చెడేవు
(కొత్త ప్రింటు (తెలుగు)
దర్శకత్వం: భాస్కరరావు
సంగీతం: ఘంటసాల
తా: ఎన్. టి. రామారావు రేలంగి, (కీ. శే. ఆర్. నాగేశ్వరరావు, అమర్‌నాథ్, రాజసులోచన, జానకి, లక్ష్మీరాజ్యం, సూర్యకాంతం.
ప్యారడైజ్ - సికింద్రాబాద్
ఆటలు: 6-00, 9-30.

నవంబర్ 12, 13, 14 తేదీలు
ఉ॥ 11-15 గం.
ప్రత్యేక ఆటలు:
భలేబావ
(తెలుగు)
తా: జగ్గయ్య, రేలంగి, గిరిజ, జానకి, గుమ్మడి.
కమల్ - హైదరాబాద్

సినిమా ఫర్నిచర్ అమ్మకం
అధునాతన పరికరములతో తయారు చేయబడి, ఉపయోగించినప్పటికిని మంచి స్థితిలోవున్న హైక్లాస్ సినిమాఫర్నిచర్ సినిమాలకు మంచి అవకాశం.
సంప్రదించండి:
S. V. J's రేడియో అండ్ ఎలక్ట్రికల్స్
ఆబిడ్‌రోడ్, హైదరాబాద్
ఫోన్: 35456
(A. A)

15-11-63 దీపావళికి
గొప్ప ఆకర్షణ

శ్రీకృష్ణనాయుడు సమర్పించు
పెంచిన ప్రేమ
భళా: యర్రాంబాబ్రావు :: పద్మశ్రీ కృష్ణమోహన్ పంజా
కమల్ - హైదరాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30.
అంజలా - సికింద్రాబాద్
ఆటలు: 6-00, 9-30.

కావ్య పరిషత్తు వారి
రాజాధిరాజు కథ
నిర్మాత: యలమంచిలి సుబ్రహ్మణ్యం
తా: ఎమ్. జి. ఆర్, పద్మిని, నంబియార్, వీరప్ప.
సాగర్ హైదరాబాద్
ప్యారడైజ్ సికింద్రాబాద్
మరియు ప్రభాత్ - నిజామాబాద్
టి. వి. విడుదల.

అంజలి = సికింద్రాబాద్
బసంత్ = హైదరాబాద్

ప్రపంచమంతటా సంచలనం గలుగజేసిన చిత్రం
రాజశ్రీ పిక్చర్స్ వారి
నవరాత్రి
ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-15, 9-30.

(2 వ పేజీ తరువాయి)

సారంభి చారు. పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీదామోదర్ రెడ్డి స్వాగతము చెప్పారు. కె. రామచంద్రారెడ్డి ఈ సందర్భములో ప్రసంగిస్తూ అచ్చంపేట పంచాయతీ సమితిలో యితర పంచాయతీ సమితులకన్నా ఆదర్శ కృషి సాగుటవల్ల పాఠశాలలఅభివృద్ధి కయి ఒక సంఘము ఏర్పాటు చేయబడి 11 వేల 800 రూ. ప్రజలనుండి విరాళములుగా సేకరించబడినది ఈరూపాయలు ఆయా పాఠశాలలకు తగిన పరికరాలు చెచ్చుటకై వినియోగించుటకై నిర్ణయించబడుట ఆంధ్రప్రదేశ్‌కే ఆదర్శమని అన్నారు.

అచ్చంపేట సమితిఅధ్యక్షులు బి. దామోదర్ రెడ్డి ప్రసంగిస్తూ ఈ సమితిలోగల 88 పాఠశాలలలో ప్రస్తుతము 46 పాఠశాలలకు మాత్రము ఈప్రజల విరాళముద్వారా బెంచీలు, కర్చీలు చిత్రపటాలు ఇతర పరికరాలు చెచ్చుటకై నిర్ణయించబడినదని తెలిపారు. జిల్లాకు బి. డి. ఒ శ్రీ సుబ్రహ్మణ్యము సమితిలో జరుగుచున్న అభివృద్ధికార్యక్రమాలను వివరిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

మహబూబునగరంజిల్లా నాల్గవతరగతి ఉద్యోగుల సంఘ సమావేశం

స్థానికజిల్లా కాంగ్రెసు కార్యాలయంలో ఈనెల 6వ తేదీ జిల్లా నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘ సమావేశం జరిగినది. ఆంధ్రప్రదేశ్ నాలుగవ తరగతి ఉద్యోగ సంఘ కార్యదర్శి మహ్మద్ ఇస్మాయిల్ సమావేశానికి అధ్యక్షతవహించారు, దాదాపు నాలుగువందలమంది ఉద్యోగులు ఈ సమావేశానికి హాజరయినారు. జిల్లా అధ్యక్షులు శ్రీ అబ్దుల్ గని స్వాగతం చెప్పారు. ఈ సందర్భంలో పురపాలక సంఘాధ్యక్షులు యస్. రంగయ్య మాట్లాడుతూ రాజకీయపార్టీకి అనుబంధంకాక ఐకమత్యంతో హక్కులను సాధించుకొనుట మంచిదనియు ఐకమత్యంతో కృషిచేసి సాధించవలసిన కోర్కెలను సాధించగలరని విన్నవించారు. ముత్యాలు చంద్రయ్య మాట్లాడుతూ సంఘ కార్యకలాపాలు ప్రజలదృష్టికి తెచ్చుటకయి ఒక పత్రిక సంఘ పక్షమున ప్రచురించాలని చెప్పారు.

అబ్దుల్ ఖయ్యూము ప్రసంగిస్తూ న్యాయసమ్మతమైన మీ కోర్కెలను ప్రభుత్వం మన్నించగలదనియు శాంతియుతంగా వాటిని సాధించుటములో కృషి సాగించవలయునని చెప్పారు. ఎ.బి. సుల్తాన్ ఉపాధ్యాయ సంఘ కార్యదర్శి రాజయ్య ఫారూఖమ్ ప్రసంగానంతరం మహ్మద్ ఇస్మాయిల్ ప్రసంగిస్తూ నాల్గవతరగతి ఉద్యోగుల గతి పూర్తిగా అధ్వాన్న పరిస్థితిలో నున్నదనీ అధికార్లు తమ గృహకృత్యాలు వారితో చేయించుటము ఆఫీసుపనులకన్నా ఎక్కువ సమయం వీరిని స్వంతపనులకయి వినియోగించుటము సహించరానిది. ఈ వెట్టికిరి నిర్మూలనకయి మనమంతా ఐకమత్యముతో ముందుకుసాగి మన న్యాయమైన కోర్కెలను తీర్చుకొనుట మంచిదనియు ఈ దినం మనకోర్కెలదినము అందువల్ల దేశంలో అన్ని పట్టణములలో ఈ సభలు జరుగుచున్నవి. ఈ సభల ద్వారా మన సమస్యలు పరిరక్షించుకోవలసిన తరుణం సమీపించినది కావున నాల్గవతరగతి ఉద్యోగులు తమ బాధ్యతలగ్రహించి ఐకమత్యంతో కృషిచేయవలయునని చెప్పారు. వీరు ప్రతిపాదించిన కోర్కెలు ఈ విధంగా నున్నవి. విదేశభవిష్యత్తుఉజ్వలపరచుటకయి మా ఉద్యోగపరిధిలో ఐకమత్యముతో కృషిచేయగలము.

10 రూ. డి.యె. అలవెన్స్ మాకు లభించవలెను. అధికార్ల గృహకృత్యాల వెట్టిచాకిరి నిర్మూలించబడవలెను. మాకు మా పిల్లలకు ఉచిత విద్యా సౌకర్యం వైద్యసౌకర్యము కలిగించవలెను, సెలవు ఇవ్వటంలో న్యాయం చేకూర్చవలెను.

హైదరాబాద్‌లో శ్రమదానముతో గ్రంథాలయ నిర్మాణము

మహబూబుగరమునకు రెండు మైళ్ళదూరంలో నున్న పాలకొండ గ్రామములో ప్రజల శ్రమదానంతో ప్రస్తుతము గ్రంథాలయము నిర్మించబడుచున్నది. ఆ గ్రామములోని 56 మంది యువకులు రాత్రిపూట శ్రమదానంతో ఈగ్రంథాలయము నిర్మించుచున్నారు. ఈనెల 5వ తేదీన జిల్లా సర్వోదయ సేవకులు ఎల్. శ్రీనివాసరావు, బి. రంగయ్య, డి. జానకిరామశర్మ ఈగ్రామము వెళ్ళి రాత్రి సమావేశం గావించి శ్రమదాన, భూదాన, గ్రామదాన ఉద్యమ పరిణామాల గూర్చి యువకులకు తెలిపారు. ఈ సందర్భములో ఈ గ్రామములో లభించిన 9 యెకరముల భూదాన భూమిని అకుటుంబాలకు పంపిణీ గావించబడినది.

రెడ్‌క్రాస్ శతాబ్ద్యుత్సవాలకు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రారంభోత్సవం చేశారు. సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్సులో జరిగిన ఈ ఉత్సవానికి రాష్ట్ర గవర్నర్ అధ్యక్షత వహించారు. చిత్రంలో కుడివైపున గవర్నర్ అధ్యక్షోపన్యాసమిస్తున్నప్పటి దృశ్యం చూడవచ్చు. ఎడమవైపున రెడ్‌క్రాస్ కార్యకలాపాలు తెలియజేసే దృశ్యాలు అలంకరింపబడిన శకటాలు జంటనగరాలలో ఊరేగింపు జరిగినప్పటి దృశ్యం.

మున్సిపాలిటీ అధ్యక్షుల ఏకగ్రీవ ఎన్నిక

జరిగిన పట్టణాలకు రు. 25వేల చొప్పున బోనస్ ఇవ్వాలని సూచన

హైదరాబాదు, నవంబరు 11

తమ అధ్యక్షుల్ని ఏకగ్రీవముగా ఎన్నుకునే మునిసిపాల్టీలకు 25వేల రూపాయలు బోనస్ ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ అధ్యక్షుల మండలి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినది.

మునిసిపల్ అధ్యక్షుల మండలి 5వ సమావేశానికి శ్రీ ముప్పన రామారావు అధ్యక్షత వహించారు.

పురపాలక మంత్రిత్వశాఖ ఆధీనంకింద ఒక పల్లికు పెట్టు అసిస్టెంట్ డైరెక్టరును, ఒక సూపరింటెండింగ్ ఇంజనీరును నియమించాలనీ ఈ సమావేశం ప్రభుత్వాన్ని కోరినది.

ప్రథమద్వితీయ గ్రేడ్ మునిసిపాల్టీలలోని పెట్టు ఆఫీసర్ల పోస్టులను రద్దుచేసి, తత్సంబంధమైన మునిసిపాల్టీ పల్లికు పెట్టుశాఖ ఇన్‌ఛార్జి గా స్పెషల్ గ్రేడు శానిటరీ ఇనస్పెక్టర్లను నియమించాలనికూడా ఈసమావేశం మరో తీర్మానంలో కోరినది.

మునిసిపల్ ఫైనాన్సు కార్పొరేషన్ ఏర్పాటు

ప్రజాప్రయోజనాల కోసం విస్తృతమైన పథకాలను మున్సిపాల్టీలు తలపెట్టడానికిగాను ఒక ప్రత్యేక సంస్థ మునిసిపల్ ఫైనాన్స్ కార్పొరేషన్‌ను ప్రభుత్వము నెలకొల్పాలని మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డిప్యూటీ డైరెక్టరు శ్రీ వాసుదేవకు ఆంధ్ర మున్సిపల్ కమీషనర్ల సంఘం సప్తమ వార్షిక సమావేశానికి అధ్యక్షత వహిస్తూ సూచించారు.

ఏకీకృత మునిసిపల్ బిల్లును ప్రవేశపెట్టు ప్రభుత్వము గైకొన్న చర్యను ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ మండలి చైర్‌మన్ శ్రీముప్పన్న రామారావు ప్రశంసించారు.

మండలి ఎన్నికలు

ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ అధ్యక్ష మండలి ఎన్నికలు జరిగినవి. శ్రీముప్పన్న రామారావు అధ్యక్షులుగా తిరిగి ఎన్నికైనారు. శ్రీమహమ్మద్ రహమతుల్లా ఉపాధ్యక్షుడుగా, కె. నరసింహారావు కార్యదర్శిగా, పి. రాఘవరెడ్డి కోశాధికారిగా ఎన్నికైనారు. కార్యవర్గ సభ్యులు: ఎ. గంగయ్య, కె. సూర్యనారాయణ, సి. పాచ్. సూర్యారావు, కె. భావనారాయణ, దావూద్, ఆర్. సుబ్బయ్యచెట్టి, పి. ఎస్. గుర్వారెడ్డి, ఉమారెడ్డి, గంగాధర, నరసింహారెడ్డి, ఆగమయ్య, డి.కె. సత్యారెడ్డి, బషీరొద్దీన్, టి. వెంకట నారాయణ, లక్ష్మీనరసయ్య, ఎస్. చంద్రశేఖర్.

ఆక్ట్రాయి విధింపుపట్ల తీవ్ర నిరసన

శ్రీ వీరేశలింగం గుప్త ప్రకటన

సికింద్రాబాద్, నవం 11

ఆంధ్ర ప్రదేశ్ ఫెడరేషన్ ఆఫ్ ఎక్స్‌సైజ్ అసోసి యేషన్సు అధ్యక్షులు శ్రీ జూలూరు వీరేశ లింగము ఇలా ప్రకటన చేస్తున్నారు:-

"ఆక్ట్రాయి మోడల్ షెడ్యూల్ యావదాంధ్రలో అమలుపరచే విషయములో హైదరాబాదు కార్పొరేషన్ మున్సుందు సమగ్ర శాసనం రూపొందించుటకు ప్రయత్నించుచున్నట్లు పత్రికలలో ప్రకటితమైనవార్త ఆంధ్ర ప్రజానీకములో ముఖ్యముగా ఆంధ్ర వాణిజ్య వర్గాలలో తిరిగి తీవ్ర సంచలనాన్ని కలిగించినది. ఇరువరలో యావదాంధ్రలో చారిత్రాత్మకమయిన హర్తాళ్ జరిపి ఆంధ్రప్రజలు, వర్తకులు ఆక్ట్రాయివిధింపుకు వ్యతిరేకతను ప్రకటించారు.

వాణిజ్య వర్గాల సంప్రదింపుల ఫలితంగా 1961 లో కేంద్ర ప్రభుత్వము ఆక్ట్రాయి డ్యూటీలను రద్దు చేయవలసిన ఆవశ్యకతను గురించి రాష్ట్రప్రభుత్వాలకు తెలియజేసింది. ద్వంద పన్నుల విధింపుకు స్వస్తి చెప్పి ఆక్ట్రాయిని అమ్మకంపన్నుతో విలీనం చెయ్యవలసినదని కేంద్ర నియమిత సలహా సంఘంవారుకూడా తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. అప్పుడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు 18-7-1962 వ తేదీన హైద్రాబాదు కమీషనరును ఉద్దేశిస్తూ, ఆక్ట్రాయిని రద్దుచేస్తే నష్టపరిహారంగా యెంతకోరేదిన్నూ, యెంతమంది సిబ్బందికి తిరిగి పని చూపింపవలసి ఉంటుంది మొదలయిన వివరాలను పంపవలసినదిగా ఆదేశించారు. ఆ సమయంలోనే ఎక్స్సైజ్ ఫెడరేషన్ వారు యీ విషయములో స్థానిక స్వపరిపాలనామాత్యులతోనూ, మేయరు, కమీషనర్లతోనూ జరిపినసంప్రదింపులలో ఆక్ట్రాయిపన్ను అమలువల్ల ఉత్పన్నమయ్యే అనర్థాలను వర్తకులకు కలిగే కష్టనష్టాలను అవినీతి లంచగొండితనం ప్రబలే అవకాశాలను విశదీకరించారు.

అభివృద్ధిపథకాలను అమలు జరపడాన్ని అది ఆటంకపరచే పొరుగులేవరూ ఉండరు. కాని పన్నుల వ్యవస్థ ఒక సక్రమమయిన, నిర్దిష్టమయిన విధముగా ఉండాలి. పన్నుల విధాన మంతా మనకు మ్రదాసు వారసత్వమే కాబట్టి ఆక్ట్రాయివిధించ కుండా మదరాసును నగరపాలక సంఘం అత్యధునాతనముగా, అతి సుందరంగా ఎలా అభివృద్ధి పరుప గలుగుతున్నారో అని హైద్రాబాదు కార్పొరేషను ఆలోచించడం శ్రేయస్కరం.

పన్నులభారంతో ప్రజలలో కొనుగోలు శక్తి నానాటికీ క్షీణించుచున్న యీ తరుణంలో ఈ ఆక్ట్రాయి పన్ను విధింపు అవాంఛనీయం. అసమంజసం, అక్రమం.

ప్రజాశ్రేయస్సుదృష్ట్యా ఆక్ట్రాయి పన్ను విధింపును హైద్రాబాదు కార్పొరేషను, ఆంధ్రప్రభుత్వము విరమించుకొనడం వాంఛనీయం, సమంజసం, సక్రమం.

చైనాలో వర్గాలనుబట్టి ఆహారం రేషన్లు

న్యూఢిల్లీ, నవం 11

షాంగ్‌హైలో ఆహారం రేషన్లు ఇవ్వడంలో వర్గవిభేదం పాటించడము జరుగుతోందని వార్తలు అందాయి. ఉన్నత తరగతికి చెందిన సైనిక దళ సభ్యులకు మాంసం, చక్కెర చిక్కుళ్ళు, దుంపనూనె అదనపు రేషనులు ఇస్తున్నారు.

మొదటి తరగతికి చెందిన సభ్యులకు మామూలు రేషన్లకు మించి 4 కాట్టీల మాంసం (ఒక్కొక్క కాట్టీ 1½ర పౌనులకు సమానం) లభిస్తున్నది.

వీరు ప్రతినెలా 20 సిగరెట్లు ఉండే 30 సిగరెట్ పెట్టెలు కొనుక్కోవచ్చు. సాంఘికంగా వారికి ఉండే హోదానుబట్టి వారు ఏరకం సిగరెట్లు వాడాలో నిర్ణయించబడుతుంది.

1958లో సిగరెట్లకు కూడా రేషనింగు పెట్టారు. అప్పటినుంచి అంతకు ముందునుంచి సిగరెటు తాగే అలవాటున్న వారిని తప్ప కొత్తవారిని ఎవర్నీ సిగరెట్లు ముట్టుకోనివ్వలేదు చైనాలో సిగరెట్లకు తూడా కరువే వచ్చింది.

---

825 బొగ్గు గనులలో బొగ్గు త్రవ్వకం

న్యూఢిల్లీ, నవం 11

గనుల చీఫ్ ఇన్‌స్పెక్టరు అధికారికంగా వెల్లడిచేసిన వివరాలనుబట్టి 1963 ఆగస్టు మాసంలో దేశంలో మొత్తం 825 బొగ్గుగనులలో బొగ్గు త్రవ్వకం జరిగిందనీ, వీటిలో రోజుకు సగటున 425,555 మంది కార్మికులకు పని లభించిందనీ తెలుస్తున్నది.

ఇంతకు ముందు నెలలో మొత్తం 823 గనులలో మాత్రమే బొగ్గు త్రవ్వకం జరుగగా, ఆ గనులలో రోజుకు సగటున 410.522 మంది కార్మికులకు పని లభించింది.

ఫతేమైదాన్, మలక్‌పేటలో రెండు హోంగార్డు కంపెనీలు

హైద్రాబాద్, నవంబరు 11

ఫతేమైదాన్, మలకుపేట పోలీగ్రౌండ్సులలో రెండు హోంగార్డుల కంపెనీలను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సంకల్పిస్తున్నది. ఈకంపెనీలలో చేరదల్చుకొనేవారు వెంటనే హోంగార్డ్సు అసిస్టెంట్ కమీషనరుకు దరఖాస్తు పెట్టుకోవాలనీ పత్రికాప్రకటన తెలుపుతున్నది. పోలీసుకంట్రోల్ రూంలో దరఖాస్తులు దొరుకుతాయి.

అఖిలభారత సైన్స్ టీచర్ల సంఘం

డిసెంబరు 28న అష్టమవార్షిక సమావేశం ప్రారంభం

న్యూఢిల్లీ, నవం 11

అఖిలభారత సైన్సు టీచర్ల సంఘము అష్టమ వార్షిక సమావేశం డిసెంబరు 28 నుండి 30వరకు అహమ్మదాబాదులో జరుగుతుంది. ప్లానింగ్ కమీషన్ సభ్యుడు డాక్టరు యస్ ఎస్. భాకర్ సమావేశాన్ని ప్రారంభిస్తారు.

అహింసాయుత మార్గమే ఉత్తమమైనది

గాంధీ స్మారక ఉపన్యాసంలో డా॥ మార్టిన్ లూథర్ కింగ్ ఉద్ఘోష

వాషింగ్‌టన్, నవం 11

రెవరెండ్ మార్టిన్ లూథర్ కింగ్ ఇక్కడ అయిదవ గాంధీస్మారక వార్షికోపన్యాసంచేస్తూ పౌరస్వత్వాల ఉద్యమాన్ని అహింసా పద్ధతులపైనే కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు.

గాంధీ స్మారకోపన్యాసాలను నిర్వహిస్తున్న హార్వర్డ్ యూనివర్సిటీలో డా॥ కింగ్ ప్రసంగిస్తూ, మహాత్మా గాంధీ ప్రవేశపెట్టిన అహింసా విధానాల ననుసరించి సాగించిన పౌరస్వత్వ ఉద్యమం ఘనవిజయాలను సాధించిందని వక్కాణించారు.

"ఆదర్శాలు, సాధనమార్గాలు అవిభాజ్యమైనవి. విధ్వంసక విధానాలు నిర్మాణాత్మక లక్ష్యాలను సాధింపజాలవు" అన్న గాంధీజీసూత్రాన్ని డా॥ కింగ్ ఉద్ఘాటించారు.

"దేశం ప్రమాదకరమైంది. అది ద్వేషించేవానికి. ద్వేషించబడేవానికీ ఇద్దరికీ నష్టదాయకమే "కంటికిబదులు కన్ను తీసుకోవాలి" అన్న పూర్వసిద్ధాంతాన్ని అనుసరించినట్లయితే అందరూ అంధులైపోతారు అన్నారాయన.

ఈ హార్వర్డు ఉపన్యాసంలోనూ, ఆ తరువాత జరిగిన రేడియో-టెలివిజన్ గోష్ఠిలోనూ డా॥ కింగ్, అమెరికాలో వర్ణ వివక్షణసమస్య పరిష్కారానికి నీగ్రోలు, శ్వేతజాతివారు "ఉమ్మడి కృషి" జరపటం "ప్రోత్సాహకరమైన సూచన" అన్నారు.

హార్వర్డు యూనివర్సిటీలో రెండు రోజులపాటు జరిగిన గాంధీ స్మారకోపన్యాసాలలో డా॥ కింగ్, అహింసాయుత, ప్రత్యక్షచర్య ఉద్యమపరిస్థితిని గురించి చెప్పారు. ఈ పౌరస్వత్వాల ఉద్యమంలో ఇతోధికంగా శ్వేతజాతివారు పాల్గొనటంపట్ల ఆయన హర్షం వెల్లడించారు.

ప్రెసిడెంట్ కెనడీ ప్రతిపాదించిన పౌరస్వత్వాల బిల్లును బలపరచవలసిందిగా ఆయన సహృదయులైన అమెరికన్లను కోరారు. ఈ బిల్లులోని కొన్ని భాగాలను గురించి డా॥ కింగ్ అసంతృప్తి వెల్లడించారు. అయినా ఇది "మంచి శాసనమే నన్నారు.

పౌరస్వత్వాల ప్రదర్శనలు ఇకముందుకూడా జరుగుతవని ఆయన చెప్పారు. "1963 లో జరిగినదానికంటే 1964 లో జరుగబోయే ఊరేగింపు ఇంకా పెద్దదిగానూ, బలమైనదిగానూ" ఉంటుందని చెప్పారు.

"శాసనం జరగటమనేది ఒకఎత్తు దాన్ని అమలుజరపటం మరొకఎత్తు" అన్నారాయన. ఈకృషిలో అహింసా ఉద్యమం ఎంతోమేలైనది అన్నారు.

గతంలో 300 థైచిలుకు నగరాలలో భోజనశాలలలో వేర్పాటు రద్దయింది. బైకాయింపు సమ్మెలద్వారానూ, స్వేచ్ఛా ప్రదర్శనలద్వారానూ, ప్రభుత్వ శీఘ్ర యాణ సౌకర్యాలలో నేర్పాటు పద్ధతి దాదాపు పూర్తిగా తొలగించబడింది.

ఎగుమతుల అభివృద్ధికి విదేశాల్లో ప్రదర్శనలు

64-65 లో 25 ప్రదర్శనలలో పాల్గొనాలని నిర్ణయం

న్యూఢిల్లీ, నవం 11

ప్రపంచ మార్కెట్లలో అమ్మకం నిమిత్తం భారతదేశం పంపగల పలు రకాల ఉత్పత్తులను విదేశీ కొనుగోలుదారు దృష్టికి తీసుకొని రావడానికి తీవ్రకృషి జరగవలసినఅవసరం ఎంతో ఉన్నదని ఇక్కడ జరిగిన ప్రదర్శనల శాశ్వతాలిక సలహా సంఘ సమావేశములో ఉద్ఘాటించబడింది.

ఈ సమావేశానికి కేంద్ర ప్రభుత్వ అంతర్జాతీయ వాణిజ్య వ్యవహారాల మంత్రి శ్రీ మనూభాయ్ షా అధ్యక్షత వహించారు. పశ్చిమ ఐరోపా, తూర్పు ఐరోపా, ఆఫ్రికా, పశ్చిమ ఆసియా, దక్షిణ, ఆగ్నేయ ఆసియాలలో -ఆస్ట్రేలియా, న్యూజిలాండులతోసహా- వివిధ దేశాలలో మొత్తం 25 ప్రదర్శనలలో భారతదేశం పాల్గొనాలని ఈ సంఘం నిర్ణయించింది. కొన్ని దేశాలలో పూర్తిగా భారతీయ ప్రదర్శనలను ఏర్పాటు చెయ్యాలని కూడా ఈ సంఘం నిర్ణయించింది.

హిందీతరగతుల్లో ప్రవేశానికి గడువు

హైద్రాబాద్, నవం 11

హైద్రాబాద్ హిందీసమితి ఖైరతాబాద్‌లోని ప్రభాత్ హిందీ, తెలుగు మాధ్యమిక పాఠశాలలో నాగరిబోధ్ నుంచి భూషణవరకు ప్రతినిత్యము రాత్రి 6-8 గంటలమధ్య హిందీ తరగతులు ఆగస్టు 1 వ తేదీనుండి నడుపుతున్నారు. ఈ తరగతులలో చేరదలచినవారు 15 నవంబరులోగా చేరవచ్చును. వివరాలకు శ్రీ పండిట్ ఓంకార్‌దత్ మిశ్రా సంచాలకులను రాత్రి 6 నుంచి 8 గంటలమధ్య సంప్రదించాలి.

భారత సేనల తరలింపు పై చైనాకు హామీ ఇవ్వలేదు

న్యూఢిల్లీ, నవం 11

ఈశాన్య సరిహద్దు ఏజెన్సీలోని మెక్‌మోహన్ రేఖ వరకు తన సేనలను పంపించే ఉద్దేశ్యం ఇండియాకులేదనీ చైనాకు భారత ప్రభుత్వం హామీ ఇచ్చినట్లు వెలువడిన వార్తలను విదేశ వ్యవహారాల మంత్రిత్వశాఖ ప్రతినిధి నేడు ఖండించారు.

నేఫాలో తనదళాలను ఉంచడంపై ఎట్టి ఆంక్షను ఇండియా ఆమోదించనప్పటికీ, తూర్పు రంగంలోని మెక్‌మోహన్ రేఖవరకు తన దళాలను పంపించడం ఇండియా ఉద్దేశ్యంకాదని సింహళ ప్రధాన మంత్రి శ్రీమతి సిరిమావో బండారునాయకే ద్వారా చైనా ప్రభుత్వానికి ఇండియా హామీయిచ్చినదని కొన్ని పత్రికల్లో వెల్వడిన వార్తలపై ఆ ప్రతినిధి వ్యాఖ్యానిస్తూ పై విధంగా అన్నారు-

"దీనికి సంబంధించి ఎవ్వరికీ ఎట్టి సమాచారం పంపబడలేదు" అని ఆ ప్రతినిధి పేర్కొన్నారు.

భారత, చైనా ప్రభుత్వాలు యుద్ధవిరమణరేఖగా గుర్తించిన ప్రాంతాలలోని వాస్తవాధీనరేఖపైన స్థావరములవరకైనాసరే కొలంబో ప్రతిపాదనలకు అనుగుణ్యంగా భారత దళాలు వెళ్ళగలవని ఆ ప్రతినిధి అన్నారు.

.....

దేశానికి ప్రమాదకారులని వెల్లడి

శెఖుపుర, నవం 11

పాకిస్తాన్ నుండి భారత భూభాగంలోనికి చొచ్చుకవస్తున్న వారు ఇండియాకు ప్రమాదకారులనీ, కావున వారు దేశం నుండి వెళ్ళి పోవాలనీ అస్సాం వ్యవసాయ మంత్రి చౌదరి ఇక్కడ అన్నారు. అస్సాంలోఅలాంటి పాకిస్తానీయుల సంఖ్య ఎంతో ఖచ్చితంగా చెప్పలేనని అన్నారు.

హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్
టెండర్ నోటీసు

దిగువ పనులకై హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ రిజిస్టర్డు కంట్రాక్టర్లనుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. 16-11-63వ తేదీ పగలు మూడు గంటలలోగా కాని అంతకు ముందుగా కాని కమీషనర్ వేర ఈ దిగువ సంతకముకల వారికి టెండర్లు చేరునటుల పంపవలెను. అవి అదే రోజు సాయంత్రము నాల్గు గంటలకు విప్పబడుతవి.

టెండర్లు స్పష్టంగా బోధపడునటుల వ్రాయబడాలి. తక్కువ కొటేషన్లు ఉన్న టెండరునే మున్సిపల్ కమీషనర్ ఆమోదించాలనే నియమమేమీ లేదు. హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రొఖరీ సెక్షన్‌నుండి టెండర్ షెడ్యూలును పొందవచ్చును.

క్రమ సంఖ్య	పని పేరు	అంచనా మొత్తం	ఎర్నెస్టు మనీలో 2½ శాతం	పని పూర్తి చేయవలసినకాలము
1.	హైకోర్టు ప్రాంతంలో సి. సి. రోడ్లను సమష్టిగా నింపుట.	3100/-	78/-	
2.	హైకోర్టు ప్రాంతంలోని వివిధ స్థలాలలో సంక్ స్లాబ్‌ల వేయుట.	3200/-	80/-	
3.	చేల్‌పూరాలో సంక్ స్లాబ్‌ల వేయుట.	3600/-	90/-	
4.	ఆస్పాల్టురోడ్ పంచ్ బురాక్ నుండి మార్వాడి సందు వరకు స్పెషల్ రిపేర్ల చేయుట.	4200/-	105/-	
5.	గురుద్వారా పేట్లబురుజ్‌వద్ద ఆస్పాల్టు రోడ్డుకు మరమ్మతులు.	3100/-	79/-	
6	ఆస్పాల్టు రోడ్డు చౌరాహా జిన్నానుండి ఘూల్‌పేట లైపు రోడ్డు మరమ్మతు.	3900/-	98/-	
7.	మోజమ్‌షాహి మొరమ్‌రోడ్డు మరమ్మతు.	3200/-	80/-	
8.	అఫ్జల్‌గంజ్ ప్రాంతంలో సంక్‌స్లాబ్‌ల తొలగించి క్రొత్తగా వేయుట.	10000/-	250/-	

రాయ్ షంషీర్ బహాదుర్
సిటీ యింజనీర్
హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్.

నేడు 2 ఆటలు: 6-30, 9-30.
జంటనగరవాసులు వేనోళ్ళ పొగడుచున్నారు
రేపటినుండి 3 ఆటలు: 3-0, 6-30, 9-30
కమల సర్కస్
రేపు స్త్రీలకు ప్రత్యేక ప్రదర్శన
మల్టీకలర్ స్పాట్ లైట్లతో నిరవధికంగా నిర్వహించబడును.



ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ - హైద్రాబాద్ - ఆం.ప్ర.
రేట్లు: బాక్స్‌సీట్: రు. 5-00, స్పెషల్ తరగతి: రు. 3-50
మొదటితరగతి: రు. 2-50, రెండవ తరగతి: రు. 1-50
గ్యాలరీ: 0-84 న. పై.
గ్యాలరీమినహా మిగతా అన్ని తరగతులకు ఉ॥ 9-00 నుండి 12-00 గం. వరకు అడ్వాన్సు బుకింగ్.
తగ్గింపు రేట్లపై 14-11-63న పిల్లలకు ప్రత్యేక ఆట

Edited Printed and Published by N. Narotham Reddy M. A. for the Golkonda Publications Ltd at Golkonda Printing Press, Hyderabad A. P.